VASANTH KUMAR
Director
Victoria Consultants
Overseas Educational Services
(Australia, Canada, U.K, U.S.A, New Zealand)
: 1-10-3, Ashok Nagar, Hyderabad-20. INDIA
: 91(40) 27628184, 27674037
: victoria.ashoknagar@gmail.com
: //www.victoriaoverseas.com
AAERI QEAC No. E334

PRAJA PRASHNA
# ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక
సంపుటి: 5 సంచిక: 281, పేజీలు - 08
ఆదివారం, మార్చి 29, 2026 వెల: 5 రూ/.

- Host On Your Domain
- Hosting / Admin Panel
- Page Builder / Social Links
- Responsive Design
- Advertisement Spaces
- Search Engine Optimization
- XML Sitemap
- Automatic Software Updates
Publish Your Newspaper/Website Online
Contact Us : 9666136456

హైదరాబాద్ | ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక | HYDERABAD

## మూసీ ప్రక్షాళన అడ్డుకునే వారి మీద
# శివతాండవం

- మూసీ ప్రక్షాళన ఒక పవిత్ర కార్యమన్న సీఎం రేవంత్
- 8 ఎకరాల్లో దాదాపు రూ. 700 కోట్లతో ఆలయ పునర్నిర్మాణం
- అడ్డుపడితే ప్రభుత్వం శివతాండవం చేస్తుంది
- విపక్షాలకు సీఎం రేవంత్ స్ట్రాంగ్ వార్నింగ్






**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** మూసీ నది ఒడ్డున మంచిరేవులలో ఓంకారేశ్వర ఆలయ నిర్మాణ కార్యక్రమం దేవుడి నిర్ణయమని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఓంకారేశ్వర ఆలయాన్ని నిర్మించడం భగవత్ కార్యంగా భావిస్తున్నామన్నారు. మంచిరేవులలో ఓంకారేశ్వర ఆలయానికి శంకుస్థాపన చేసిన సీఎం రేవంత్.. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడారు. మూసీ నదిని బాగు చేయాలని గతంలో అనేక మంది ప్రయత్నించారన్న సీఎం ఈ అవకాశం తమ ప్రభుత్వానికి దక్కడం అదృష్టమన్నారు. ఈ కార్యక్రమం బాధ్యతే కాదు, పవిత్రమైన కార్యమని చెప్పుకొచ్చారు. 'నదీ పరీవాహక ప్రాంతాల్లోనే నాగరికత అభివృద్ధి చెందింది. సముద్ర తీరంలోనే నగరాలు వెలిశాయి. దేశాల అభివృద్ధికి సముద్రాలు, నదులే ఆధారం. నదీ జలాలను సరిగా వాడుకోకుంటే ఎంతో నష్టం. తెలిసో తెలియకో నదులను కలుషితం చేస్తున్నాం. కాలుష్యం వల్లే వచ్చే సమస్యలేంటో ఢిల్లీని చూస్తే తెలుస్తోంది. ఈశ్వరుడి ఆశీర్వాదంతో మూసీ నది ప్రక్షాళన చేస్తాం. ఎవరైనా అడ్డుపడితే రాష్ట్ర ప్రభుత్వం శివతాండవం చేస్తుంది. కాలుష్యం వల్ల భావితరాలు నాశనమయ్యే ప్రమాదం ఉంది. దానివల్ల పిల్లలకు అనేక వ్యాధులు వస్తున్నాయి.మూసీనది కాలుష్యం అనేది మానవ తప్పిదం. ప్రకృతి తప్పిదం కాదు. మానవ తప్పిదాన్ని అరికట్టాలని లేకుంటే భావితరాలు నష్టపోతాయి. వాళ్లు చేయలేని పనిని ఎవరూ చేయకూడదని

2లో..

### బెంగాల్‌లో గెలిచాక ఢిల్లీని
# స్వాధీనం చేసుకుంటాం
## - బీజేపీకి మమతా బెనర్జీ హెచ్చరిక



కోల్కతా (ప్రశ్న న్యూస్) పశ్చిమ బెంగాల్‌కు హాని తలపెట్టే ప్రయత్నాలు బీజేపీ కొనసాగిస్తే, ఆ పార్టీ కేంద్రంలో అధికారం కోల్పోవడం ఖాయమని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధినేత్రి మమతా బెనర్జీ హెచ్చరించారు. రాణిగంజ్‌లో నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో ఆమె మాట్లాడుతూ, బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో వరుసగా నాలుగోసారి గెలవడమే తమ పార్టీ లక్ష్యమని అన్నారు. పశ్చిమ బెంగాల్‌లో విజయం సాధించిన అనంతరం ఢిల్లీని కూడా స్వాధీనం చేసుకోవడానికి వివిధ రాజకీయ పార్టీలను ఏకం చేస్తామని అన్నారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే వారు బుల్డోజర్లను ఉపయోగించి అందరినీ బయటకు గెంటివేస్తారని హెచ్చరించారు. బెంగాల్‌కు నష్టం చేసే ప్రయత్నాలు చేస్తే బీజేపీ జాతీయస్థాయిలో దెబ్బతింటుందని అన్నారు. 'ఎస్ఐఆర్' ప్రక్రియ పేరుతో ఓటర్ల జాబితా నుంచి కొన్ని పేర్లను తొలగించడం ద్వారా ఎన్నికల సంఘం బీజేపీకి అనుకూలంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. బీజేపీ తమ గెలుపు కోసం దర్యాప్తు సంస్థలను ఉపయోగించుకుంటోందని ఆరోపించారు. బీజేపీ నుంచి దేశాన్ని రక్షించడమే తమ పార్టీ ప్రధాన లక్ష్యమని అన్నారు. రాణిగంజ్‌లోని పర్వత ప్రాంతాల్లో తరచూ కొండచరియలు

2లో..


## మూసీ ఒడ్డున భారీ హోటళ్లు,
# బిజినెస్ సెంటర్ల నిర్మాణం ఎందుకు?
### - అవినీతి గురించి ప్రశ్నిస్తే సీఎం బెదిరింపులకు దిగుతున్నారని ఆగ్రహం



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) మూసీ ఒడ్డున ఉన్న ఇళ్లు చట్టవిరుద్ధమని చెప్పే ప్రభుత్వం, అదే ప్రాంతంలో భారీ హోటళ్లు, బిజినెస్ సెంటర్లు నిర్మించాలనుకోవడం ద్వంద్వ వైఖరికి నిదర్శనమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. మూసీ ప్రాజెక్టు పేరుతో లక్షలాది ఇళ్లను కూల్చివేయడానికి, దాదాపు 3 వేల ఎకరాల భూమిని సేకరించి కార్పొరేట్ కంపెనీలకు అప్పగించడానికి ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, రేవంత్ రెడ్డి కుంభకోణాలు, అవినీతి గురించి ప్రశ్నిస్తే బెదిరింపులకు దిగుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మైనింగ్ అక్రమాలను ప్రశ్నిస్తే ప్రతిపక్షాన్ని బెదిరించే ధోరణిలో మాట్లాడారని మండిపడ్డారు. ముఖ్యమంత్రికి బెదిరింపులు అలవాటుగా మారాయని, కానీ ఆయన బెదిరింపులకు బీఆర్ఎస్ భయపడదని గుర్తుంచుకోవాలని అన్నారు. ఎన్నికల సమయంలో ఎన్నో హామీలు ఇచ్చారని, వాటిని అమలు చేయడానికి ఖజానాలో ఒక్క రూపాయి లేదని చెబుతున్న ముఖ్యమంత్రి, మూసీ ప్రాజెక్టు కోసం మాత్రం లక్షన్నర కోట్ల రూపాయలు

2లో..

## ప్రజాస్వామ్యంలో ఎవరికైనా పార్టీ పెట్టుకునే హక్కు ఉంటుంది
### - కల్వకుంట్ల కవిత కొత్త పార్టీపై బండి సంజయ్ స్పందన



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కొత్త రాజకీయ పార్టీని ప్రారంభించబోతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కవిత పార్టీపై కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ప్రజాస్వామ్యంలో ఎవరికైనా పార్టీ పెట్టుకునే హక్కు ఉంటుందని, అది వారి వ్యక్తిగత, రాజకీయ స్వేచ్ఛకు సంబంధించిందని ఆయన వ్యాఖ్యానించారు. తెలంగాణ

2లో..

# అమరావతి నగరం ఆంధ్రప్రదేశ్ ఆత్మ
### - ఇక ఎవరూ టచ్ చేయలేరన్న సీఎం చంద్రబాబు




**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్‌కు ఒకటే రాజధాని అది అమరావతేనని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. అమరావతి అజేయం, అద్భుతం, అజరామరమని అభివర్ణించారు. అమరావతిని ఎవరూ టచ్ చేయలేరని పునరుద్ఘాటించారు. శాశ్వత రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించాలని కేంద్రాన్ని కోరుతూ శుక్రవారం శాసనసభలో ముఖ్యమంత్రి చంద్రబాబు తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ తీర్మానాన్ని సభ ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, అమరావతి ఆంధ్రప్రదేశ్ ఆత్మ అని, రాష్ట్ర భవిష్యత్తుకు పునాది అని అభివర్ణించారు.

#### అమరావతికి చట్టబద్ధత

ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం 2014లోని సెక్షన్-5(2)ను సవరించాలని ఈ తీర్మానం ద్వారా కేంద్రాన్ని కోరారు. చట్టంలో రాజధానిని పేర్కొనేచోట 'ఎట్ అమరావతి' అనే పదాన్ని చేర్చాలని ప్రతిపాదించారు. సీఆర్డీఏ చట్టం ప్రకారం నోటిఫై చేసిన ప్రాంతాలన్నిటికీ రాజధాని పరిధి వర్తింపజేసేలా చట్ట సవరణ చేయాలని కోరారు. శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించిన ఈ తీర్మానాన్ని స్పీకర్ అయ్యన్నపాత్రుడు రాజ్యసభ ఛైర్మన్, లోక్‌సభ స్పీకర్‌తో పాటు కేంద్ర హోంమంత్రికి

2లో..

## సౌదీ అరేబియా యువరాజుతో ఫోన్
### - భారతీయులకు తోడ్పాడు అందిస్తున్నందుకు ప్రధాని ధన్యవాదాలు



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సౌదీ అరేబియా యువరాజు, ప్రధానమంత్రి మహమ్మద్ బిన్ సల్మాన్‌తో ఫోన్‌లో మాట్లాడారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల వేళ, ఆయా దేశాధినేతలతో ప్రధాని మోదీ సంప్రదింపులు కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో సౌదీ ప్రధానితో మోదీ మాట్లాడారు. ఈ సందర్భంగా మౌలిక సదుపాయాలపై జరుగుతున్న దాడులను

2లో..

## అంగన్‌వాడీ కేంద్రాల్లోని
# పిల్లలకు బ్రేక్ ఫాస్ట్
### - "తొలి ముద్ద" పథకం ప్రారంభించిన సీఎం రేవంత్



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ ప్రభుత్వం మరో పథకాన్ని ప్రారంభించింది. రాష్ట్రంలోని చిన్నారుల కోసం తొలి ముద్ద పథకాన్ని ప్రారంభించింది. అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారులకు బ్రేక్‌ఫాస్ట్ అందించే క్రమంలో భాగంగా తొలి ముద్ద పేరుతో కొత్త పథకాన్ని శనివారం ప్రారంభించారు. తెలంగాణ అసెంబ్లీ ప్రాంగణంలో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఈ పథకం ప్రారంభమైంది. తొలి ముద్ద పథకంలో భాగంగా రాష్ట్రంలోని అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారులకు ఇక నుంచి ఉప్మా, కిచిడీ మిక్స్ బ్రేక్‌ఫాస్ట్‌గా అందించనున్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన రేవంత్ రెడ్డి, దేశానికి తొలి ప్రధానమంత్రిగా వ్యవహరించిన జవహర్ లాల్ నెహ్రూ విద్యారంగం, నీటిపారుదల రంగానికి అధిక ప్రాధాన్యం ఇచ్చారని గుర్తు చేశారు. మన దేశంలో ప్రస్తుతం ఆహార భద్రత ఉందని అయితే పోషకాలతో కూడిన న్యూట్రిషన్ ఫుడ్ మాత్రం అందడం లేదని సీఎం రేవంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. తమ కాంగ్రెస్ ప్రభుత్వం బిడ్డ గర్భంలో ఉన్నప్పటి నుంచే తల్లికి పౌష్టిక ఆహారం అందిస్తోందని వివరించారు. ఆరేళ్లలోపు చిన్నారులకు సరైన పౌష్టికాహారం అందిస్తేనే వారిలో ఎదుగుదల సక్రమంగా ఉంటుందని సరైన ఆహారం అందకపోవటం వల్లనే సమస్యలు వస్తున్నాయని అభిప్రాయపడ్డారు. అలాంటి పరిస్థితులు రాకూడదనే ఉద్దేశంతోనే తమ ప్రభుత్వం ఇలాంటి పథకాలను అమలు చేస్తోందని వివరించారు. ఈ క్రమంలోనే బ్రేక్ ఫాస్ట్ స్కీం ప్రారంభించామన్న

2లో..

## అసెంబ్లీలో నారా లోకేశ్
# ఉద్వేగం
### - అమరావతిపై తేల్చాలని జగన్‌కు సవాల్



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి అనుకూలమో, వ్యతిరేకమో వైసీపీ అధినేత జగన్ స్పష్టమైన సమాధానం చెప్పాలని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ డిమాండ్ చేశారు. రాజధానిగా అమరావతిని కొనసాగించే అంశంపై చారిత్రక తీర్మానం చేసేందుకు శనివారం నిర్వహించిన ప్రత్యేక శాసనసభ సమావేశంలో ఆయన ఉద్వేగభరితంగా ప్రసంగించారు. 5 కోట్ల ఆంధ్రుల భవిష్యత్తుకు సంబంధించిన ఇంత కీలకమైన సమావేశం జరుగుతుంటే, ప్రతిపక్ష నేత జగన్ బెంగళూరులో ఏం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు.

2లో..

# ఉగ్రభూమిగా పాకిస్థాన్
### - గ్లోబల్ టెర్రరిజం ఇండెక్స్‌లో అగ్రస్థానం



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ప్రపంచవ్యాప్తంగా ఉగ్రవాదం తగ్గుముఖం పడుతున్నప్పటికీ, పాకిస్థాన్ మాత్రం దానికి పూర్తి భిన్నమైన దిశలో పయనిస్తోంది. గ్లోబల్ టెర్రరిజం ఇండెక్స్ (జీటీఐ) 2026 ప్రకారం, ఉగ్రవాదం వల్ల అత్యంత ఎక్కువగా ప్రభావితమైన దేశంగా పాకిస్థాన్ అగ్రస్థానంలో నిలిచింది.

2లో..

# 2034లో హైదరాబాద్‌లో ఒలింపిక్స్ లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు
## - స్పోర్ట్స్ మీట్‌లో రేవంత్ రెడ్డి

- 14 ఏళ్ల తరువాత తొలిసారి లెజిస్లేచర్స్ స్పోర్ట్స్
- అంతర్జాతీయ ప్రమాణాలతో స్టేడియాల అభివృద్ధి
- క్రీడా పాలసీని తీసుకొచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) 'నిత్యం రాజకీయాల్లో మునిగి తేలుతూ నిరంతరం సమస్యలంపరిష్కారం కోసం విరామం లేకుండా పనిచేసే వారికి ఇది అద్భుతమైన అవకాశం. ఇక్కడ అద్భుతంగా ఆడకపోవచ్చు, కానీ అద్భుతమైన క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించడానికి ఎల్బీ స్టేడియం వేదిక అవుతుంది.

2లో..

# అసెంబ్లీలో నారా లోకేశ్ ఉద్వేగం

ఇది వ్యక్తిగత అంశం కాదని, రాష్ట్ర ప్రజలందరి భవిష్యత్తుతో ముడిపడి ఉందని అన్నారు.

### హైదరాబాద్ అభివృద్ధి.. రాష్ట్ర విభజన బాధ

ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ రాష్ట్ర విభజన నాటి పరిస్థితులను, హైదరాబాద్‌తో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. తాను పుట్టి పెరిగింది హైదరాబాద్‌లోనే అని, ఆ నగరంతో ప్రతి ఒక్కరికీ భావోద్వేగ సంబంధం ఉందని అన్నారు. హైదరాబాద్ నగరంలో ప్రతి గల్లీ తనకు తెలుసన్నారు. చంద్రబాబు ముందుచూపుతో ఐటీ, ఫార్మా వంటి రంగాల్లో పెట్టుబడులు ఆకర్షించి సైబరాబాద్‌ను నిర్మించడం ద్వారా హైదరాబాద్‌ను ప్రపంచపటంలో నిలిపారని కొనియాడారు. "ఆనాడు విజన్-2020 అన్నప్పుడు చాలామంది ఎగతాళి చేశారు. కానీ ఈరోజు అది వాస్తవరూపం దాల్చింది. అందరం కలిసి చెమటోడ్చి అభివృద్ధి చేసిన హైదరాబాద్‌ను వదిలిరావాల్సి వచ్చింది. పార్లమెంటులో తలుపులు మూసి, చర్చ లేకుండా రాష్ట్రాన్ని అడ్డగోలుగా విభజించారు. కట్టుబట్టలతో మెడబట్టి బయటకు గెంటేశారన్న భావన ఇప్పటికీ నాలో ఉంది" అని లోకేశ్ ఆవేదన వ్యక్తం చేశారు.

### లోటు బడ్జెట్, నాసిరకం భవనాలు

విభజన అనంతరం ఆంధ్రప్రదేశ్ తీవ్రమైన కష్టాలతో ప్రయాణం ప్రారంభించిందని లోకేశ్ వివరించారు. రూ.16 వేల కోట్ల లోటు బడ్జెట్‌తో, రాజధాని కూడా లేకుండా రాష్ట్రం ఏర్పడిందన్నారు. విభజన చట్టంలోని షెడ్యూల్ 9, 10 సమస్యలు ఇప్పటికీ పరిష్కారం కాలేదని, ఆనాడు ఏపీకి అత్యంత నాసిరకమైన భవనాలను కేటాయించి అవమానించారని గుర్తుచేశారు. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లోనూ చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని ముందుకు నడిపించేందుకు అహర్నిశలు శ్రమించారని పేర్కొన్నారు.

### అందరి మద్దతుతో అమరావతి.. మాట మార్చిన జగన్

రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు సమదూరంలో ఉంటుందనే ఉద్దేశంతో, 5 కోట్ల ఆంధ్రుల ఆకాంక్షలకు అనుగుణంగా కృష్ణా-గుంటూరు మధ్య అమరావతిని రాజధానిగా నిర్ణయించామని లోకేశ్ తెలిపారు. ఆనాడు ప్రతిపక్ష నేతగా ఉన్న జగన్మోహన్ రెడ్డి, "ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టను, అమరావతికి సంపూర్ణ మద్దతు ఇస్తున్నాను" అని శాసనసభ సాక్షిగా చెప్పిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. జనసేన, బీజేపీ సహా అన్ని పార్టీలు అమరావతికే మద్దతు పలికాయన్నారు. కానీ, "రాజధాని అమరావతే" అని ప్రజలకు అబద్ధం చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత జగన్ మూడు ముక్కలాట ఆడారని తీవ్రంగా విమర్శించారు.

### ఇది రైతుల త్యాగం.. వారి జీవితం

అమరావతి కేవలం భూమి కాదని, అదొక ఎమోషన్ అని, రైతుల త్యాగఫలమని లోకేశ్ అన్నారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం రైతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి 58 రోజుల్లోనే దాదాపు 35 వేల ఎకరాల భూమిని ప్రభుత్వానికి అప్పగించారని కొనియాడారు. రైతుకు భూమి కేవలం ఆస్తి కాదని, అది వారి జీవితం, గుర్తింపు, భవిష్యత్ అని పేర్కొన్నారు.

అలాంటి భూమిని త్యాగం చేసిన రైతులకు ప్రతి ఒక్కరూ శిరస్సు వంచి నమస్కరించాలని పిలుపునిచ్చారు. ఈ రైతుల త్యాగం వల్లే ఈరోజు మనం ఈ అసెంబ్లీలో కూర్చున్నామని అన్నారు.

### కుల ప్రస్తావనపై విమర్శ.. క్షమాపణ చెప్పాలి

గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రాజధానికి కులం రంగు పులిమే ప్రయత్నం చేశారని లోకేశ్ ఆరోపించారు. ఒకే సామాజిక వర్గానికి దోచిపెడుతున్నారని చేసిన ఆరోపణలను ఆయన ఖండించారు.

పొన్నూరు నాగేశ్వరరావు అనే దళిత రైతు రాజధాని కోసం భూమి ఇచ్చి, పెరిగిన ధరతో తన పిల్లలను ఉన్నత చదువులు చదివించుకున్నారని ఉదహరించారు. అమరావతి వల్ల ఎంతోమంది జీవితాలు మారిపోయాయని తెలిపారు. మాట తప్పి, మడమ తిప్పి అమరావతి రైతులను, ఆంధ్రప్రదేశ్ ప్రజలను మోసం చేసినందుకు జగన్ తక్షణమే క్షమాపణలు చెప్పాలని మంత్రి లోకేశ్ డిమాండ్ చేశారు.

# అమరావతి నగరం ఆంధ్రప్రదేశ్ ఆత్మ

పంపించారు. ఈ తీర్మానం ప్రతుల్ని కేంద్ర హోంశాఖ కార్యదర్శికి, ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి కూడా పంపడం ద్వారా అధికారిక ప్రక్రియను పూర్తి చేశారు.

### రైతుల త్యాగం.. జగన్‌పై విమర్శలు

రాష్ట్ర భవిష్యత్తు కోసం 34 వేల ఎకరాల భూములను త్యాగం చేసిన రైతులకు శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నానని ముఖ్యమంత్రి చంద్రబాబు సభలో భావోద్వేగంగా ప్రసంగించారు. రైతులు ఇచ్చింది కేవలం భూమి కాదని, రాష్ట్ర భవిష్యత్తును ఇచ్చారని కొనియాడారు. ఇదే సమయంలో, గత ప్రభుత్వంపై, ప్రతిపక్ష నేత జగన్‌పై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. "ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అమరావతికి బేషరతుగా మద్దతు ఇస్తున్నానని చెప్పిన వ్యక్తి, అధికారంలోకి వచ్చాక రోజుకో మాటతో ఊసరవెల్లి రాజకీయాలు చేశారు. రాజ్యాంగంలో రాజధాని అనే పదం లేదని అంటారు. వీళ్లకు ఏదైనా ప్రత్యేక రాజ్యాంగం ఉందా? వీళ్లు రాజారెడ్డి రాజ్యాంగాన్ని అనుసరిస్తారు, దేశం అనుసరించేది అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని" అని చంద్రబాబు ఎద్దేవా చేశారు. అమరావతికి రుణాలు రాకుండా ప్రపంచ బ్యాంకుకు ఈ-మెయిల్స్ పంపడం వంటి కుట్రలకు పాల్పడ్డారని ఆరోపించారు.

### చారిత్రక నేపథ్యం.. కోల్పోయిన రాజధానులు

తెలుగువారి చారిత్రక వైభవాన్ని గుర్తుచేస్తూ, కృష్ణానది తీరంలోని అమరావతిని రాజధానిగా చేసుకుని శాతవాహనులు పాలించారని చంద్రబాబు అన్నారు.

బ్రిటిష్ మ్యూజియంలో సైతం 'అమరావతి గ్యాలరీ' మన ఘన చరిత్రకు నిదర్శనమని చెప్పారు. బ్రిటిష్ పాలనలో మద్రాస్ ప్రెసిడెన్సీలో తెలుగు ప్రాభవాన్ని కోల్పోయామని, పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగంతో కర్నూలు రాజధానిగా ఆంధ్రరాష్ట్రం ఏర్పడిందని గుర్తుచేశారు. ఆ తర్వాత హైదరాబాద్ రాజధానిగా ఆంధ్రప్రదేశ్ ఏర్పడిందని, ఇప్పుడు విభజనతో దాన్ని కూడా కోల్పోయి అమరావతిని నిర్మించుకుంటున్నామని వివరించారు. రాజధానులు కోల్పోతూ వివక్ష, అవమానాలు భరిస్తూ వచ్చామని ఆవేదన వ్యక్తం చేశారు.

### గత ఐదేళ్ల విధ్వంసం

2019లో ఒక్క ఛాన్స్‌తో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం, ప్రజావేదికను కూల్చివేసి విధ్వంస పాలనకు నాంది పలికిందని చంద్రబాబు ఆరోపించారు. అమరావతిని నాశనం చేసి రాష్ట్రాన్ని 30 ఏళ్లు వెనక్కి నెట్టారని మండిపడ్డారు. రాజధాని కోసం పోరాడిన రైతులపై లాఠీలతో కొట్టి, బూట్లతో తన్ని, అక్రమ కేసులు పెట్టి 'కీచకపర్వం' సాగించారని దుయ్యబట్టారు. మూడు రాజధానుల బిల్లును శాసన మండలిలో అడ్డదారిలో ఆమోదింపజేయాలని చూసినా, న్యాయస్థానాలు అడ్డుకున్నాయని గుర్తుచేశారు. ఈ తుగ్లక్ నిర్ణయాల వల్ల రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా పోయాయని విమర్శించారు.

### హైదరాబాద్ స్ఫూర్తి.. అమరావతి భవిష్యత్

తాను విజన్-2020తో సైబరాబాద్‌ను ఇటుక ఇటుక పేర్చి నిర్మించానని, దాని ఫలితంగానే హైదరాబాద్ నగరం దేశంలోనే 'మోస్ట్ లివబుల్ సిటీ'గా నిలిచి, రూ.1.05 లక్షల కోట్ల ఆదాయాన్ని సమకూరుస్తోందని చంద్రబాబు తెలిపారు.

అదే స్ఫూర్తితో అమరావతిని కూడా దేశం గర్వించేలా 'బ్లూ అండ్ గ్రీన్ సిటీ'గా, భవిష్యత్ నగరంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. రాజధాని ఒకటే అయినా, అభివృద్ధిని రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు విస్తరిస్తామని, విశాఖ, అమరావతి, తిరుపతి రీజియన్లను సమానంగా అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. 2028 నాటికి పనులన్నీ పూర్తి చేసి అమరావతికి ఒక సంపూర్ణ రూపాన్ని తీసుకువస్తామని చంద్రబాబు శాసనసభకు హామీ ఇచ్చారు.

# ముగిసిన బహిరంగ వేలం.



హోళగుంద :మండల కేంద్రంలో స్థానిక మేజర్ గ్రామ కార్యాలయంలో మేజర్ గ్రామ పంచాయతీకి చెందిన ఆదాయ వనరులైన హోటల్ సైట్లు 1,2,3,4,5 మరియు వారపు సంత మార్కెట్,బస్టాండ్,సృజల స్రవంతిలకు శనివారం సర్పంచ్ చలువాది రంగమ్మ అధ్యక్షతన డిప్యూటీ ఎంపీడీఓ చక్రవర్తి ఆధ్వర్యంలో పంచాయతీ అభివృద్ధి అధికారి రాజశేఖర్ బహిరంగ వేలం నిర్వహించారు

.ఇందులో హోటల్ సైట్ - 1ని దిడ్డి చిన్న మల్లయ్య 3 లక్షల 75 వేలు దక్కించున్నారు.హోటల్ సైట్ - 2ను నూర్జహాన్ 3 లక్షల 57 వేలకు దక్కించుకున్నారు.హోటల్ సైట్ - 3ను దిడ్డి నాగప్ప 3 లక్షల 35 వేలకు దక్కించుకున్నారు.హోటల్ సైట్ - 4ను వీరన్న గౌడ 3 లక్షల 68 వేలకు దక్కించుకున్నారు.హోటల్ సైట్ - 5 చాకలి పార్వతి 2 లక్షల 81 వేలకు దక్కించుకున్నారు.సృజల స్రవంతి (వాటర్ ప్లాంట్) వీరన్న గౌడ 62 వేలకు దక్కించుకున్నారు.ఈ సందర్భంగా పంచాయతీ అభివృద్ధి అధికారి రాజశేఖర్ మాట్లాడుతూ వారపు సంత మార్కెట్,బస్టాండ్ లను వాయిదా వేసినట్లు తెలిపారు.అలాగే పాటదారులు పాడిన మొత్తాన్ని వారం రోజుల్లో చెల్లించాలని చెప్పారు.

# ఆళ్లగడ్డ మున్సిపల్ కార్యాలయం లో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

## పాల్గొన్న అధికారులు..

ఆళ్లగడ్డ నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ పట్టణం లోని మున్సిపల్ కార్యాలయంలో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర కార్యక్రమంలో భాగంగా రిసోర్స్ పర్సన్ కు కంపోస్టు తయారీ బిన్స్ ను పంపిణీ చేసినట్లు మున్సిపల్ కమిషనర్ కిషోర్ తెలిపారు.

మీడియాతో ఆయన మాట్లాడుతూ.. మూడవ శనివారం రంజాన్ పండుగ సందర్భంగా సెలవు దినం రావడంతో ప్రస్తుత శనివారం స్వర్ణాంధ్ర కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

గౌరవ ముఖ్యమంత్రి వర్యులు ఆదేశాల మేరకు, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆళ్లగడ్డలోని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో జీరో వేస్టేజ్ కార్యక్రమంలో భాగంగా కార్యాలయాన్ని సిబ్బంది శ్రమదానం చేసి శుభ్రపరచడం జరిగిందని తెలిపారు.ప్రభుత్వం ఇంకుడు గుంతలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించడం జరిగిందని ఇందులో భాగంగా తమ కార్యాలయం ఆవరణలో కూడా నీటి నిలువ ఉండేలాగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇకపై ఇల్లు అపార్ట్మెంట్స్ నిర్మించే ప్రజలకు కూడా ఇంకుడు గుంతలు నిర్మిస్తేనే ప్లాన్ అప్రూవల్ చేసేలాగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని కమిషనర్ కిషోర్ వివరించారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ జ్యోతి రత్నకుమారి, సానిటరీ ఇన్స్పెక్టర్ బాలస్వామి పాల్గొన్నారు

## 2034లో హైదరాబాద్‌లో

# ఒలింపిక్స్ లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు

ఈ మైదానంలో శిక్షణ పొందిన వారు మంత్రివర్గంలో ఉన్నారు. క్రికెట్‌లో దేశానికి వన్నె తెచ్చిన అజారుద్దీన్ మంత్రివర్గ సభ్యులుగా ఉన్నారు. హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో ఏర్పాటుచేసిన ప్రజాప్రతినిధుల క్రీడా పోటీల కార్యక్రమంలో ముఖ్యమంత్రి కీలక వ్యాఖ్యలు చేశారు. 'రంజీ క్రికెట్ మ్యాచ్ ఆడిన వాకిటి శ్రీహరి క్రీడా శాఖ మంత్రిగా ఉన్నారు. ఒకప్పుడు క్రీడలకు ఎంతో ప్రాధాన్యం ఉండేది. కానీ తెలంగాణ ఏర్పడిన తరువాత క్రీడా స్ఫూర్తి కరువైంది. అందుకే ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక స్పోర్ట్స్ పాలసీని తీసుకొచ్చాం' అని తెలంగాణ సీఎం వివరించారు. మట్టిలో మాణిక్యాలను వెలికి తీయాలని సీఎం కప్ పోటీలను నిర్వహించామని చెప్పారు. 140 కోట్ల జనాభా ఉన్న మన దేశం ఒలంపిక్స్ లో ఒక్క పతకం సాధించలేదని గుర్తుచేశారు. '3 కోట్ల జనాభా ఉన్న సౌత్ కొరియా 32 గోల్డ్ మెడల్స్ తెచ్చుకుంది. సౌత్ కొరియా స్పోర్ట్స్ యూనివర్సిటీకే 16 గోల్డ్ మెడల్స్ వచ్చాయి. క్రీడాకారులను రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రోత్సహిస్తోంది' అని రేవంత్ రెడ్డి తెలిపారు. 'విద్యార్థులకు నేను ఒక్కటే విజ్ఞప్తి చేస్తున్నా. చదువుతో పాటు క్రీడల్లో ఆసక్తి పెంచుకుని రాణించండి. క్రీడా స్ఫూర్తిని నింపేందుకే ప్రపంచ ఫుట్ బాల్ దిగ్గజం మెస్సీని హైదరాబాద్ తీసుకొచ్చాం' అని వివరించారు.

దీనిపై ప్రతిపక్ష నాయకులు వివాదం సృష్టించే ప్రయత్నం చేశారని ఫుట్‌బాల్ దిగ్గజం హైదరాబాద్‌కు వస్తే మన ఖ్యాతి ప్రపంచానికి తెలిసింది. కానీ ప్రతిపక్ష నాయకులు డ్రగ్ లాడ్ కింగ్‌ను రాష్ట్రానికి పిలవాలని భావిస్తున్నారో నాకు తెలియదు' అని చెప్పారు. 'ఫామ్‌హౌస్ పార్టీలకు దూరంగా.. మత్తుకు దూరంగా ఉండాలని క్రీడలను ప్రోత్సహిస్తున్నాం. ఎల్బీ స్టేడియం రాజకీయ కార్యకలాపాలకే పరిమితమైంది. ఎల్బీ స్టేడియాన్ని అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నాం. గచ్చిబౌలి స్టేడియాన్ని ప్రపంచ క్రీడా పోటీలు నిర్వహించేలా అభివృద్ధి చేయబోతున్నాం. బేగంపేట హాకీ క్రీడా మైదానాన్ని ప్రభుత్వం అభివృద్ధి చేస్తుంది' అని తెలంగాణ సీఎం వెల్లడించారు. ఫుట్‌బాల్‌లో గతంలో దేశానికి మెడల్స్ తెచ్చిన ఏడుగురిలో 4 గురు మన ప్రాంతానికి చెందినవారు ఉన్నారని మళ్లీ ఆ స్థాయికి క్రీడా స్ఫూర్తిని నింపి క్రీడాకారులను తయారు చేయాలని సంకల్పించామని చెప్పారు.

# ఘనంగా ముత్యాల తలంబ్రాల ఊరేగింపు

**తిరుపతి,** తిరుపతి శ్రీ కోదండరామాలయంలో శ్రీ సీతారాముల కల్యాణాన్ని పురస్కరించుకుని శనివారం ఉదయం ముత్యాల తలంబ్రాల ఊరేగింపు ఘనంగా జరిగింది. ముందుగా టిటిడి పరిపాలనా భవనంలోని ఖజానా విభాగంలో టిటిడి అధికారులు ముత్యాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ముత్యాలను ఊరేగింపుగా తీసుకొచ్చి శ్రీ కోదండరామాలయ ప్రధాన అర్చకులు శ్రీ ఆనందకుమార్ దీక్షితులకు అందించారు. అక్కడినుండి అంబారీపై ముత్యాలను ఊరేగింపుగా తీసుకెళ్లారు. ఈ ఊరేగింపు తీర్థకట్ట వీధి, గాంధీ రోడ్డు, శ్రీగోవిందరాజస్వామివారి ఆలయ దక్షిణ మాడ వీధి, బజారు వీధి గుండా ఆలయానికి చేరుకుంది.

# విభజన చట్టంలో పెట్టిన సెక్షన్ 94(3) సంగతేంటి చంద్రబాబు గారూ

**విజయవాడ** అమరావతి చట్టబద్ధతకు అసెంబ్లీ తీర్మానం హర్షణీయమే. సెక్షన్ 5 సవరణకు కేంద్రాన్ని కోరడం న్యాయబద్ధమే. మళ్లీ ఏ జగన్ లాంటోళ్లు వస్తే.. అని ముందుచూపు ఉండడం మీ విజన్ కి నిదర్శనం అనుకుందాం. మరి రాజధాని కోసం విభజన చట్టంలో పెట్టిన సెక్షన్ 94(3) సంగతేంటి చంద్రబాబు గారూ అని ఏపీసీసీ ఛీఫ్ షర్మిలా రెడ్డి ప్రశ్నించారు.సెక్షన్ 5 ( సబ్ సెక్షన్ 2) లో ఎట్ అమరావతి పదాన్ని పెట్టించేందుకు ఉన్న శ్రద్ధ. - సెక్షన్ 94(3) కింద అమరావతి ఫండ్స్ అడిగేందుకు లేదా ? గెజిట్ తోనే అమరావతి గెయిన్ అవుతుందా ? ఆంధ్రప్రదేశ్ నూతన రాజధాని నిర్మాణ భాధ్యత కేంద్రానిదే అని తెలియదా ? ఎంతైతే అంత కేంద్రం నిధులు ఇవ్వాల్సిందే అనే క్లాజ్ సెక్షన్ 94(3ట) చదవలేదా ? కేంద్రం చేస్తున్న మోసంపై వద్దా అసెంబ్లీ తీర్మానం ? నిధులు హక్కుగా ఇవ్వాల్సిందేనని చేయొద్దా తీర్మానం ? విభజన చట్టానికి కేంద్రం తూట్లు పొడుస్తుంటే అసెంబ్లీ వేదికగా తీర్మానం వద్దా? మోడీ గారిచ్చిన చెంబుడు నీళ్లు,తట్టెడు మట్టితో సరిపెట్టుకుందామా అని నిలదీసారు.ం

ఇదే బీజేపీ రాజధానికి ఇచ్చిన గొప్ప ప్రసాదంగా భావిద్దామా ? అసలొద్దు.. అప్పులిప్పిస్తే చాలని రాజీపడదామా? - పదో పరకో ముష్టిగా పడేస్తుంటే ఇప్పటికింతే సంతోషం అనుకుందామా? అమరావతికి నిర్మాణానికి పట్టే రూ.1 లక్ష కోట్లు ప్రజల నెత్తిమీద వేద్దామా? ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ పక్షాన సంధిస్తున్న ప్రశ్నలపై కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు అసెంబ్లీ వేదికగా సమాధానం చెప్పాలని అన్నారు.

## మూసీ ప్రక్షాళన అడ్డుకునే వారి మీద

# శివతాండవం

కొంతమంది అడ్డుపడుతున్నారు. ఈ ప్రాంత ప్రజల సమస్యలు చూసి ఎన్జీటీలో కేసు ఎలా వేశారు. ఈ ప్రాజెక్టును అడ్డుకునేందుకు పటోళ్ల కార్తీక్ రెడ్డి వేసిన కేసును వెనక్కి తీసుకోవాలి. ఇప్పటికైనా మనసు మార్చుకోవాలని సబితక్కను కోరుతున్నా. లేకుటే ఈ ప్రాంత ప్రజలు సామాజిక బహిష్కరణ చేస్తారు. ఆరు నూరైనా ఈ ప్రాజెక్టు పూర్తి చేసి తీరుతాం. అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అంతకు ముందు గండిపేట మండలం మంచిరేవులలో సీఎం రేవంత్ రెడ్డి కుటుంబ సమేతంగా వీరభద్రస్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం ఓంకారేశ్వర స్వామి ఆలయానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క , పలువురు ఎమ్మెల్యేలు, అధికారులు పాల్గొన్నారు. ఈ ఆలయ నిర్మాణానికి ఇప్పటికే డిజైన్ ఖరారు కాగా త్రీడీ వీడియోను కూడా ప్రభుత్వం రిలీజ్ చేసింది. చారిత్రక వీరభద్ర స్వామి ఆలయానికి సమీపంలోనే ఓంకారేశ్వర స్వామి ఆలయాన్ని నిర్మించనున్నారు. 8 ఎకరాల్లో రూ.700 కోట్లతో ఓంకారేశ్వరస్వామి ఆలయ నిర్మాణం జరగనుంది. మూసీ నదిలో 100 అడుగులు శివుని విగ్రహం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని ప్రభుత్వం చెబుతోంది. పార్కులు, బోటింగ్‌తో పాటు విశాలమైన పార్కింగ్ సదుపాయాలు కల్పించనున్నారు.

## బెంగాల్‌లో గెలిచాక ఢిల్లీని స్వాధీనం చేసుకుంటాం

విరిగిపడటం వల్ల ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని, ఇలాంటి పరిస్థితుల్లో ప్రమాదకర ప్రాంతాలను విడిచిపెట్టి సురక్షిత ప్రాంతాలకు వెళ్లేవారికి తమ ప్రభుత్వం గృహవసతితో పాటు రూ.10 లక్షల ఆర్థిక సాయం అందజేస్తుందని హామీ ఇచ్చారు.

## ప్రజాస్వామ్యంలో ఎవరికైనా

# పార్టీ పెట్టుకునే హక్కు ఉంటుంది

రాజకీయాల్లో రాబోయే కొత్త సమీకరణాలకు ఇది సంకేతమని అన్నారు. కొత్త పార్టీ పెట్టాలనే కవిత ఆలోచనను తాము స్వాగతిస్తున్నామని తెలిపారు. ఇదే సమయంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పై ఆయన విరుచుకుపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ వైఫల్యానికి కేసీఆరే ప్రధాన కారణమని బండి సంజయ్ తీవ్ర స్థాయిలో విమర్శించారు. "కాళేశ్వరానికి కేసీఆర్ అతిపెద్ద ఇంజనీర్. టోపీ పెట్టుకుని మరీ ఆయనే దీనిని డిజైన్ చేశారు" అంటూ ఎద్దేవా చేశారు. ఆయన తీసుకున్న తప్పుడు నిర్ణయాల వల్లే ప్రాజెక్టు కుంగిపోయిందని, వేల కోట్ల ప్రజాధనం వృథా అయిందని మండిపడ్డారు. ఈ పాపమంతా గత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉపయోగిస్తున్న భాష తెలంగాణ సమాజం తలదించుకునేలా ఉందని బండి సంజయ్ మండిపడ్డారు. ప్రధాని మోదీపై విమర్శలు చేసే క్రమంలో రేవంత్ స్థాయి దిగజారి మాట్లాడుతున్నారని ఆరోపించారు. కాళేశ్వరం అవినీతిపై చర్యలు తీసుకోవడంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.

## మూసీ ఒడ్డున భారీ హోటళ్లు,

# బిజినెస్ సెంటర్ల నిర్మాణం ఎందుకు?

ఖర్చు చేస్తామని చెప్పడం విడ్డూరమని అన్నారు. మూసీ ప్రాజెక్టు పేరుతో అక్రమాలకు తెరలేపుతున్నారని ఆరోపించారు. అధికార పార్టీ అవినీతిని ప్రశ్నిస్తే, శివతాండవం చేస్తానని ముఖ్యమంత్రి చెప్పడం విడ్డూరమని అన్నారు. ముఖ్యమంత్రి అహంకారపూరితంగా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ నగరాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని పేర్కొన్నారు.

# ఉగ్రభూమిగా పాకిస్థాన్

ఈ నివేదికలోని గణాంకాలు పాకిస్థాన్ ఎదుర్కొంటున్న తీవ్రమైన అంతర్గత సవాళ్లను, దశాబ్దాలుగా అనుసరిస్తున్న విధానాల వైఫల్యాలను స్పష్టంగా ఎత్తిచూపుతున్నాయి. గ్రీక్ సిటీ టైమ్స్ తన కథనంలో వెల్లడించిన వివరాల ప్రకారం, ఈ సూచీలో పాకిస్థాన్ ఉగ్రవాదానికి కేంద్ర బిందువుగా నిలిచింది. 2025 సంవత్సరంలోనే దేశంలో 1,045 ఉగ్రదాడులు జరిగాయని, వాటిలో 1,139 మంది ప్రాణాలు కోల్పోయారని నివేదిక వివరించింది. మరో 1,595 మంది గాయపడగా, 655 మందిని ఉగ్రవాదులు బందీలుగా పట్టుకున్నారు. ఇండెక్స్‌లో 8.574 స్కోరుతో పాకిస్థాన్ అన్ని దేశాల కంటే ముందుంది. 2013 తర్వాత పాకిస్థాన్‌కు ఇదే అత్యంత హింసాత్మక సంవత్సరమని నివేదిక పేర్కొంది. ప్రపంచమంతటా ఉగ్రవాదం తగ్గుతుంటే, పాక్‌లో ఈ స్థాయి పెరుగుదల ఆందోళన కలిగిస్తోంది.పాకిస్థాన్‌లో జరుగుతున్న హింస భౌగోళికంగా కొన్ని ప్రాంతాలకే పరిమితమైందని నివేదిక గుర్తించింది. ముఖ్యంగా ఖైబర్ పఖ్తుంఖ్వా, బలూచిస్థాన్ ప్రావిన్సులలోనే 2025లో మొత్తం దాడుల్లో 74 శాతం, మరణాల్లో 67 శాతం నమోదయ్యాయి. ఈ ప్రాంతాలు నిరంతర అస్థిరత, బలహీనమైన ప్రభుత్వ నియంత్రణతో ఉగ్ర కార్యకలాపాలకు కేంద్రాలుగా మారాయని నివేదిక తెలిపింది. ఆఫ్ఘనిస్థాన్-పాకిస్థాన్ సరిహద్దు వెంబడి దశాబ్దాలుగా ప్రభుత్వాలు అనుసరిస్తున్న ఉదాసీన వైఖరే ఇందుకు కారణమని విశ్లేషించింది. పాకిస్థాన్‌లోని గిరిజన ప్రాంతాలు చాలా కాలంగా పాక్షిక పాలనలో ఉండటం వల్ల అల్-ఖైదా, హక్కానీ నెట్‌వర్క్, స్థానిక ఉగ్ర సంస్థలకు సురక్షిత స్వర్గధామంగా మారాయని నివేదిక వెల్లడించింది. డ్యూరాండ్ లైన్‌కు ఇరువైపులా ఉన్న జాతి, సామాజిక బంధాలు సరిహద్దులు దాటి ఉగ్రవాదుల కదలికలకు మరింత ఆస్కారం కల్పిస్తున్నాయని పేర్కొంది. దీనివల్ల నిఘా, నియంత్రణ సంక్లిష్టంగా మారాయి. ప్రభుత్వ పాలన బలహీనంగా ఉన్న చోట ఉగ్రవాద నెట్‌వర్క్‌లు ఎలా పనిచేస్తాయో ఈ పరిస్థితులు స్పష్టం చేస్తున్నాయని నివేదిక నొక్కి చెప్పింది. గతంలో తీసుకున్న విధానపరమైన నిర్ణయాలు, నిర్మాణ లోపాల సంచిత ప్రభావమే పాకిస్థాన్ ప్రస్తుత దుస్థితికి కారణమని గ్లోబల్ టెర్రరిజం ఇండెక్స్ తేల్చి చెప్పింది. కొన్ని ప్రాంతాలలో దాడులు కేంద్రీకృతం కావడం, నిర్దిష్ట గ్రూపుల ప్రాబల్యం పెరగడం వంటివి పాక్ వ్యవస్థపై తీవ్రమైన ఒత్తిడిని సూచిస్తున్నాయి. ఈ సూచీలో పాకిస్థాన్ అగ్రస్థానానికి చేరడం అనేది ఒక సుదీర్ఘ ప్రయాణం యొక్క ఫలితమని, ఈ పరిస్థితికి దారితీసిన అంశాలు ఇప్పటికీ చురుకుగా ఉన్నాయని నివేదిక స్పష్టం చేసింది.

## సౌదీ అరేబియా యువరాజుతో ఫోన్

మోదీ ఖండించారు. నౌకాయానం స్వేచ్ఛగా కొనసాగడం, షిప్పింగ్ మార్గాలను సురక్షితంగా తెరిచి ఉంచాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సౌదీ అరేబియాలోని భారతీయులకు నిరంతరం తోడ్పాటు అందిస్తున్నందుకు యువరాజుకు ధన్యవాదాలు తెలిపారు."సౌదీ అరేబియా యువరాజు మహమ్మద్ బిన్ సల్మాన్‌తో మాట్లాడి, పశ్చిమ ఆసియాలో కొనసాగుతున్న సంఘర్షణపై చర్చించాను. ప్రాంతీయ ఇంధన మౌలిక సదుపాయాలపై జరిగిన దాడులను భారత్ ఖండిస్తుందని పునరుద్ఘాటించాను" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. పశ్చిమాసియాలో యుద్ధం ప్రారంభమైన తర్వాత ప్రధాని మోదీ పలుమార్లు గల్ఫ్ దేశాధినేతలతో ఫోన్‌లో మాట్లాడారు. ఈ నేపథ్యంలో యూఏఈ, ఖతార్, బహ్రెయిన్, కువైట్, జోర్డాన్, ఇరాన్, ఫ్రాన్స్, ఇజ్రాయెల్, మలేషియా దేశాధినేతలతో ఇటీవల ప్రధాని మోదీ మాట్లాడారు. పరిస్థితులపై ఎప్పటికప్పుడు చర్చిస్తున్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాల్లోని

# పిల్లలకు బ్రేక్ ఫాస్ట్

రేవంత్ రెడ్డి, అయితే ప్రభుత్వం ఏ ప్రణాళికలు రచించినా అమలు చేయాల్సిన బాధ్యత మాత్రం అంగన్‌వాడీ టీచర్లదేనని స్పష్టం చేశారు. తొలి ముద్ద పథకాన్ని విజయవంతంగా అమలు చేయాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులను కన్నబిడ్డలుగా చూసుకోవాలని వారికి పౌష్టికాహారం అందించాలన్నారు.

### అంగన్వాడీలకు సెల్ ఫోన్లు పంపిణీ..

మరోవైపు సీఎం రేవంత్ రెడ్డి అంగన్వాడీ కార్యకర్తలకు సెల్ ఫోన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన అంగన్‌వాడీ కేంద్రాలు సొంత భవనాల్లోనే ఉండాలని అధికారులకు స్పష్టం చేశారు. అందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. అంగన్‌వాడీ సిబ్బందిని తెలంగాణ ప్రభుత్వం కుటుంబసభ్యుల్లా భావిస్తోందన్న సీఎం రేవంత్ రెడ్డి అంగన్వాడీల సమస్యలపై ఎప్పటికప్పుడు చర్చిస్తున్నట్లు తెలిపారు. అంగన్వాడీ కార్యకర్తల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో ప్రయత్నిస్తున్నట్లు వివరించారు.

# ఏప్రిల్ 7న కోడెల పంపిణీ

**– జిల్లా కలెక్టర్ : గరిమ అగ్రవాల్**



**వేములవాడ / సిరిసిల్ల (ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ తిప్పాపూర్ గోశాలలో వచ్చే నెల ఏప్రిల్ 7న ఉదయం 7 గంటలకు 300 కోడెలను అర్హులైన రైతులకు పంపిణీ చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు.సిరిసిల్లతో పాటు ఉమ్మడి కరీంనగర్,పరిసర జిల్లాల సన్నకారు, చిన్నకారు రైతులు (1.5 నుంచి 5 ఎకరాల భూమి ఉన్న వారు) అర్హులని పేర్కొన్నారు. రైతులు పట్టాదారు పాస్‌బుక్, ఆధార్, వ్యవసాయ అధికారుల ధ్రువపత్రాలతో ప్రభుత్వ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.జియో ట్యాగింగ్ కలిగిన కోడెలను మాత్రమే పంపిణీ చేస్తామని, వాటి సంరక్షణపై రైతులు పూర్తి బాధ్యత వహించాలని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు.

# మద్యం మత్తులో వీరంగం

## నలుగురు వ్యక్తులు బైండోవర్

**– కరీంనగర్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ : ఏ. నిరంజన్ రెడ్డి**



**కరీంనగర్ రూరల్ (ప్రశ్న న్యూస్)** కరీంనగర్ రూరల్ మండలంలోని దుర్శేడ్ గ్రామంలో మద్యం మత్తులో అల్లర్లు సృష్టించిన నలుగురు వ్యక్తులపై రూరల్ పోలీసులు చర్యలు తీసుకున్నారు.దుర్శేడు గ్రామానికి చెందిన శనిగారం మనోజ్, ఇర్గురాల అవినాష్, ఎల్కపెల్లి పవన్, కాశిపాక మహేష్ అనే నలుగురు వ్యక్తులు మద్యం సేవించి గ్రామంలో గొడవకు దిగడంతో శాంతి భద్రతలకు భంగం కలిగే పరిస్థితి ఏర్పడింది.ఈ ఘటనపై స్పందించిన కరీంనగర్ రూరల్ పోలీసులు వారిని అదుపులోకి తీసుకొని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు రూరల్ మండల తహసీల్దార్ ఎదుట హాజరుపరిచారు. అనంతరం ఒక్కొక్కరిని రూ.1,00,000 పూచీకత్తుతో మంచి ప్రవర్తన పాటించాలని షరతుపై బైండోవర్ చేసినట్లు కరీంనగర్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏ. నిరంజన్ రెడ్డి తెలిపారు.

# వేములవాడ గౌడసత్రం సేవలకు కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ప్రశంసలు

**– గౌడ సత్రం సేవలకు కేంద్రం మద్దతు**

**– కేంద్ర మంత్రి, కరీంనగర్ ఎంపీ :బండి సంజయ్ కుమార్**






**వేములవాడ (ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడలో నిర్వహిస్తున్న గౌడ నిత్య అన్నదాన సత్రం సేవలు తెలంగాణ రాష్ట్రానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు. గౌడ కులానికి చెందిన వారు ఈ సేవలను వినియోగించుకొని సత్రం కార్యకలాపాలను మరింత విస్తరించాలన్నారు. కరీంనగర్‌లోని చైతన్యపురి,శ్రీ మహాశక్తి అమ్మవారి ఆలయంలో గౌడ సత్రం చైర్మన్ మహంకాళి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ, సినీ నటుడు డాక్టర్ సుమన్ సారథ్యంలో వేములవాడలో సత్రం స్థాపన జరగడం అభినందనీయమని అన్నారు.వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంకు వచ్చే భక్తులకు ప్రతిరోజూ అన్నదానం అందించడం గొప్ప సేవగా అభివర్ణించారు. ఈ సేవలను భవిష్యత్తులో మరింత విస్తరించేందుకు తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. గౌడ సత్రం చైర్మన్ మహంకాళి శ్రీనివాస్ గౌడ్ చేస్తున్న సేవలను ప్రత్యేకంగా ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో కోలగాని శ్రీనివాస్, చెన్నమనేని వికాస్ రావు, కాశి పీఠాధిపతి శ్రీమాన్, రేగుల మల్లికార్జున్, కోల కృష్ణస్వామి, దాది అశోక్, సురగౌని రాజు, భైరవుని దేవయ్య, అబ్బగౌని సురేష్, రావుల రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# తీగల గుట్టపల్లి శివారులో పేకాటపై దాడి - ఐదుగురు అరెస్ట్

**– కరీంనగర్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ : ఏ. నిరంజన్ రెడ్డి**



**కరీంనగర్ రూరల్ (ప్రశ్న న్యూస్)** కరీంనగర్ రూరల్,తీగలగుట్టపల్లి శివారులో పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో పోలీసులు దాడి చేసి ఐదుగురిని అరెస్ట్ చేశారు. కరీంనగర్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏ. నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ రైడ్‌లో నిందితులు పరారయ్యే ప్రయత్నం చేయగా వెంటాడి పట్టుకున్నారు.పట్టుబడిన వారిలో కాశెట్టి రాజేష్, కర్ర విజేందర్ రెడ్డి, కాశెట్టి రమేష్, సంకురి శ్రవణ్, జోనుకుటి నారాయణ ఉన్నారు. వారి వద్ద నుంచి రూ. 41,500 నగదు, పేకాట సామగ్రి, ఐదు బైకులు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి కోర్టుకు తరలించామని రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి తెలిపారు.

# నారీమణుల జిమ్ బాట

- రోజు రోజుకు పెరుగుతున్న సంఖ్య
- ప్రతి జిమ్ లో 30 శాతం మంది మహిళలే
- మహిళల కోసం ప్రత్యేకంగా జిమ్ లు ఏర్పాటు
- బరువు తగ్గేందుకు కొందరు
- ఆరోగ్య సమస్యల నుంచి ఉపశమనం కోసం మరికొందరు





**నారీమణులు జిమ్ బాట పట్టారు. ఆరోగ్యంపై అవగాహన.. శ్రద్ధ పెరగడమే ఇందుకు కారణంగా చెబుతున్నారు. శరీరానికి శ్రమలేక పోవడం వల్ల అనేక రోగాలకు మూలమని తెలిసిన మహిళలు వయస్సుతో నిమిత్తం లేకుండా ఆరోగ్యం కోసం జిమ్ లను ఆశ్రయిస్తున్నారు. నారీమణుల డిమాండ్ను దృష్టిలో ఉంచుకుని మహిళల కోసం మేడ్చల్ పట్టణంలో ప్రత్యేక జిమ్లను సైతం ఏర్పాటు చేశారు.**

**(చిన్న-- మేడ్చల్ ప్రశ్న న్యూస్ )**

మారిన ఆహారపు అలవాట్లు, జీవన విధానం వల్ల అనేక అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. ముఖ్యంగా మహిళల్లో ఒబేసిటీ, కీళ్లనొప్పులు వంటివి పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో వైద్యుల సూచనలు, ఆరోగ్యంపై అవగాహనతో చాలామంది వ్యాయామంపై దృష్టిసారిస్తున్నారు. కొందరు ఉదయాన్నే లేచి వాకింగ్, జాగింగ్ వంటివి చేస్తుండగా, మరికొందరు జిమ్ లో చేరుతున్నారు. జిమ్ అంటే సాధారణంగా పురుషులు మాత్రమే వెళతారన్న భావన ఉండేది. అయితే, గడిచిన కొన్నాళ్లుగా జిమ్ లో చేరుతున్న మహిళల సంఖ్య గణనీయంగా పెరిగింది. కరోనా తరువాత జిమ్ కు వస్తున్న మహిళలు 20 శాతం మేర పెరిగినట్టు నిర్వాహకులు చెబుతున్నారు. ప్రస్తుతం ప్రతి జిమ్ లోనూ 30 శాతం మంది మహిళలు ఉంటున్నారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతూ వైద్యులు, సహచరుల సూచనలు మేరకు జిమ్ బాట పడుతున్న మహిళల సంఖ్య అధికంగా ఉంటోంది. వీరిలో ఎక్కువగా గృహిణులు ఉంటున్నారు. పీసీవోడీ, పీసీవోఎస్, థైరాయిడ్, మైగ్రేన్, ఫ్యాటీ లివర్, బీపీ, షుగర్, కీళ్ల నొప్పులు వంటి ఇబ్బందులతో బాధపడేవారు వాటి నుంచి ఉపశమనం పొందేందుకు జిమ్ బాట పడుతున్నారు. నిపుణుల పర్యవేక్షణలో వ్యాయామాలు చేస్తూ బరువు తగ్గడంతో పాటు ఇతర సమస్యల నుంచి బయటపడే ప్రయత్నం చేస్తున్నారు. ఆయా సమస్యలతో బాధపడుతున్న మహిళల్లో చాలామందికి జిమ్ లో చేరిన నాలుగు, ఐదు నెలల్లోనే మంచి ఫలితాలు కనిపిస్తున్నట్టు చెబుతున్నారు. గడిచిన కొన్నాళ్లుగా తాను అధిక బరువుతో బాధపడుతున్నానని, జిమ్ లో చేరిన ఏడు నెలల్లో ఆరు కిలోల వరకు బరువు తగ్గినట్టు శ్వేత అనే గృహిణి చెప్పారు.

### విద్యార్థునుల సంఖ్య అధికం..

జిమ్ కు వస్తున్న ప్రతి వంద మంది మహిళల్లో 20 మంది విద్యార్థినులు, మరో 10 మంది గృహిణులు, మరో 20 మంది వరకు ఉద్యోగినులు ఉంటుండగా, పది మంది పదిహేనేళ్ల లోపు బాలికలు ఉంటున్నారు. బాలికలు స్పోర్ట్స్ కోసం జిమ్ లో చేరి శరీర ఆకృతిని మార్చుకుంటున్నారు. మేడ్చల్ పట్టణంలో జిమ్ ను బట్టి నెలకు రూ.1500 నుంచి రూ.2000 వరకు ఫీజు తీసుకుంటున్నారు. మూడు నెలలు, ఆరు నెలలు, ఏడాది ప్యాకేజీలు కూడా ఉంటాయి. జిమ్ లో చేరే మహిళలు తప్పనిసరిగా రోజుకు కనీసం గంట నుంచి రెండు గంటలు సమయాన్ని కేటాయిస్తున్నారు.

### ఇవీ వర్కౌట్స్..

మహిళల సమస్యలు, అవసరాలను బట్టి వర్కౌట్స్ చేయిస్తామని ట్రైనర్స్ చెబుతున్నారు. ఎక్కువగా స్ట్రెంత్ ట్రైనింగ్, హీట్ వర్కవుట్స్, బాడీ టోనింగ్, ఫ్యాట్ లాస్, వెయిట్ లాస్ / గెయిన్ వర్కౌట్స్ చేయిస్తుంటారు

. జిమ్ లో చేరే మహిళలు తప్పనిసరిగా డైట్ కూడా ఫాలో కావాల్సి ఉంటుంది. పర్సనల్ ట్రైనర్స్ డైటుకు సంబంధించి మెనూ చెబుతారు. ఒకవైపు వర్కౌట్స్ చేస్తూనే డైట్ పాటించడం ద్వారా అనుకున్న లక్ష్యాలను చేరుకునేందుకు అవకాశం ఉంటుంది.

### కళకళలాడుతున్న జిమ్ లు..

ఒకప్పుడు జిమ్ లు పురుషులపైనే ఆధారపడి ఉండేవి. ఇప్పుడు మహిళలు కూడా భారీగా వస్తుండడంతో అందుకు అనుగుణంగా నిర్వాహకులు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. కొన్నిచోట్ల ప్రత్యేకంగా మహిళల కోసం జిమ్ లు నిర్వహిస్తున్నారు. మహిళల కోసం ఫిట్నెస్ ట్రైనర్లను నిర్వాహకులు నియమించుకుంటున్నారు. కొన్నిచోట్ల పురుష ట్రైనర్సే మహిళలతో వర్కౌట్లు చేయిస్తుంటారు. ఒకప్పుడు జిమ్ అంటే ఉదయం, సాయంత్రం వేళల్లో మాత్రమే తెరిచి ఉండేది. ఇప్పుడు 24 గంటలు రన్ చేస్తున్నారు. మహిళలు ఎప్పుడు కావాలంటే అప్పుడు చేసుకునే వెసులుబాటును జిమ్ నిర్వాహకులు కల్పిస్తున్నారు

# బసంత్ నగర్ కేశవ్ రామ్ సిమెంట్ ఫ్యాక్టరీని సందర్శించిన జిల్లా పరిషత్ హై స్కూల్ ఎక్లాస్పూర్ విద్యార్థిని విద్యార్థులు



**మంథని ( ప్రశ్న న్యూస్)** మంథని మండల పరిధిలోని ఎగ్లాస్పూర్ జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులు ఇండస్ట్రియల్ విజిట్ లో భాగంగా ఈరోజు జడ్పీహెచ్ఎస్ ఏక్లాస్పూర్ విద్యార్థిని విద్యార్థులు బసంత్ నగర్ లోని కేశవరం సిమెంట్ ఫ్యాక్టరీని సందర్శించినారు. బసంత్ నగర్ సిమెంట్ ఫ్యాక్టరీలోని రా మెటీరియల్ ఐరన్, జిప్సం ఏ విధంగా క్రషర్ చేస్తారు అదేవిధంగా



బొగ్గుతో హీట్ట్ చేసే విధానము చివరిగా ఇవన్నీటిని కలిపి క్రషర్ చేసి పొడి చేసి సిమెంట్ గా మార్చే విధానం ప్రత్యక్షంగా చూడడం జరిగింది. తర్వాత సిమెంట్ బ్యాగులను నింపే విధానము వాటిని మిషన్ సహాయంతోనే గూడ్స్ రైల్లో ఎక్కించే విధానము మొత్తంగా ఆటోమేటిక్ సిస్టంతో నడిచేటువంటి ఫ్యాక్టరీలోని వివిధ భాగాలను పరిశీలించి సిమెంట్ తయారీ విధానం పూర్తిగా ప్రాక్టికల్ గా జడ్పీహెచ్ఎస్ ఎక్లాస్పూపూర్ విద్యార్థులు తెలుసుకోవడం జరిగింది. హెడ్మాస్టర్ జి జ్యోతి గారి ఆధ్వర్యంలో ఇండస్ట్రియల్ విజిట్ కి వెళ్ళినటువంటి బృందంలో సంతోష్,డాక్టర్ రవి దొమ్మటి ,సుచిత్ర రాజశేఖర్ ,అన్నం శ్రీనివాస్ ,మంజుల, పోచం, మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పోచమ్మ తల్లి దీవెనలు అందరిపై ఉండాలి: ఆకారపు అరుణ్ పటేల్

**– రామ్ రెడ్డి నగర్ లో ఘనంగా పోచమ్మ తల్లి 12వ వార్షికోత్సవం**





**ఉప్పల్ (ప్రశ్న న్యూస్)** వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ రాంరెడ్డి నగర్ కాలనీలో ఘనంగా శ్రీ పోచమ్మ తల్లి దేవాలయం 12వ వార్షికోత్సవ వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఉప్పల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు.ఈ సందర్భంగా అరుణ్ పటేల్ ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీ వాసులందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని అమ్మవారి ఆశీస్సులు అందరి పై ఉండాలని అన్నారు. ఆలయ కమిటీ సభ్యులు అరుణ్ పటేల్ ని ఘనంగా సత్కరించి తీర్థప్రసాదాలను అందజేశారు.ఇలాంటి వార్షికోత్సవాలు భక్తిని పెంపొందించడమే కాకుండా, కాలనీ ప్రజల మధ్య ఐక్యతను, సోదరభావాన్ని పెంపొందిస్తాయని కొనియాడారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్టు సంక్షేమ సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కీర్తి సంతోష్ రాజ్, హరినేత్రం, లింగమూర్తి, చందర్ రాయుడు, రమేష్, వెంకటేష్,చేవెళ్ల మల్లయ్య, రవీందర్ రెడ్డి, టిల్లు గౌడ్కె సత్తయ్య, సిద్దు రాజు, భాను, సురేష్, సిద్ధూ, భాస్కర్, అశోక్, చోట, రాజేష్,నాని, సాయి, మిట్టు, చిరు, సునీత, సుజాత, ప్రభావతి, కాలనీ వాసులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.


# దాహార్థులకు చల్లని నీరందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్న ఎరవెల్లి దేవేందర్ రావు

**– తన తండ్రి జ్ఞాపకార్థం గత ఏడేళ్లుగా ఉచిత చల్లని మినరల్ వాటర్ ఏర్పాటు**

**– సమాజ సేవ ప్రతి ఒక్కరి బాధ్యత**

**– మాధవి మెస్ నిర్వాహకులు, సమాజసేవకులు : ఎరవెల్లి దేవేందర్ రావు**

**సిరిసిల్ల (ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ ప్రాంతంలో "మాధవి మెస్" నిర్వాహకులు, సామజిక సేవకులు ఎరవెల్లి దేవేందర్ రావు ప్రతి ఏడాది వేసవి కాలంలో దాహార్థుల కోసం చల్లని మినరల్ వాటర్ అందిస్తూ సేవాభావాన్ని చాటుతున్నారు. తన తండ్రి దివంగత ఎరవెల్లి ప్రభాకర్ రావు జ్ఞాపకార్థం గత 7 ఏళ్లుగా స్వంత నిధులతో రంజన్లు ఏర్పాటు చేయడం విశేషం.ఈ సందర్భంగా ఎరవెల్లి దేవేందర్ రావు మాట్లాడుతూ"వేసవిలో ప్రయాణీకులు, పాదచారులు తీవ్ర దాహంతో ఇబ్బంది పడుతుంటారు. వారికి ఒక గ్లాస్ చల్లని నీళ్లు అందించడం ద్వారా తండ్రి జ్ఞాపకాన్ని స్మరించుకుంటున్నాను. సమాజానికి సేవ చేయడం మనందరి బాధ్యత. చిన్న సహాయం అయినా ఎవరికైనా ఉపశమనం కలిగిస్తే అదే నాకు ఆనందం" అని తెలిపారు.అనంతరం పలువురు స్థానిక ప్రజలు మాట్లాడుతూ"ప్రతి సంవత్సరం ఇలా చల్లని నీరు ఏర్పాటు చేసి దాహార్థుల దప్పిక తీర్చడం చాలా గొప్ప విషయం. ఎరవెల్లి దేవేందర్ రావు సేవాభావం అందరికీ ఆదర్శం. ఇలాంటి కార్యక్రమాలు మరింత మంది ముందుకు రావడానికి ప్రేరణ కలిగిస్తాయి" అని అభిప్రాయపడ్డారు.



# పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయం

- పేదల సొంతింటి కల ఇందిరమ్మ ప్రభుత్వంలో నెరవేరుతుంది
- నూతన ఇందిరమ్మ గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి



**మేడ్చల్ (ప్రశ్న న్యూస్ )** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేడ్చల్ డివిజన్ పరిధిలోని రాయిలాపూర్ గ్రామంలో అమృత గారి నూతన ఇందిరమ్మ గృహ ప్రవేశ కార్యక్రమంలో టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి,మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని,రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభోత్సవం చేయడం ఎంతో సంతోషకరంగా ఉందని,పేదల కళ్ళలో ఆనందం నింపడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని,ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామాలు,పట్టణాలు లేవని అన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని,ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదిగాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి,మేడ్చల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోమారం రమణా రెడ్డి,మేడ్చల్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చీర్ల రమేష్ కురుమ,మేడ్చల్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ,తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫారం మాజీ అధికార ప్రతినిధి గరిసెల సురేందర్ ముదిరాజ్,మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఓబిసి సెల్ అధ్యక్షులు గువ్వ రవి ముదిరాజ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మురళీ గౌడ్,సత్తి రెడ్డి,గర్ధాస్ నరేందర్,భూపాల్ రెడ్డి,ప్రభాకర్ రెడ్డి,భాస్కర్ రెడ్డి,మురళి గౌడ్,కార్తిక్ రెడ్డి,నవీన్ ముదిరాజ్ గారు,అర్జున్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు,లబ్ధిదారులు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ ఒకటో తేదీ నుండి ఆన్లైన్ లో ఇసుక బుకింగ్



**ధర్పల్లి (ప్రశ్న న్యూస్)** ధర్పల్లి మండల కేంద్రశీ ఎమ్మార్వో కార్యాలయం లో గతంలో అనుమతి లేకుండా డంపింగ్ చేసిన ఇసుకను జిల్లా కలెక్టర్ ఆదేశాల అనుసారం వేలం పాట నిర్వహించగా 2 లక్షల రూపాయలు వచ్చినట్టు ఎమ్మార్వో తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ల ఆదేశాల అనుసారం ఇసుకను ఇక నుండి మన ఇసుక వాహనం అనే వెబ్సైట్ ద్వారా ఆన్లైన్లో బుక్ చేసుకోవాలని మండల ప్రజలకు సూచించారు. ఇట్టి ఇసుక రవాణా కు స్థానిక తాసిల్దార్, పంచాయతీ సెక్రెటరీ నోడల్ ఆఫీసర్గా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో డిటి ప్రవీణ్ కుమార్, ఆర్ ఐ రాజేశ్వర్, జి పి ఓ లు రాజారాం, గంగాధర్లు పాల్గొన్నారు.

## యువ భారత్ రన్‌ను సక్సెస్ చేయండి : ఎమ్మెల్సీ మల్క కొమురయ్య

- ఉదయం 6 గంటలకే పీపుల్స్ ప్లాజాలో ఫిట్ నెస్ రన్
- ఫిట్ ఇండియా స్ఫూర్తితో యువ భారత్ రన్
- సీఈఓ మల్క యశస్వి మానస పుత్రికగా రన్ ఫర్ ఫిట్ నెస్
- యూత్ ఫిట్ నెస్ తో ఉండాలని ఆకాంక్ష



**హైదరాబాద్ ( ప్రశ్న న్యూస్ )** హైదరాబాద్ పీపుల్స్ ప్లాజాలో మార్చి 29న ఆదివారం ఉదయం 6 గంటలకు యువ భారత్ ఫిట్ నెస్ రన్ ప్రోగ్రామ్ నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్సీ , ఢిల్లీ పబ్లిక్ స్కూల్ హైదరాబాద్ , పల్లవి గ్రూప్ విద్యాసంస్థల ఛైర్మన్ మల్క కొమురయ్య , ఢిల్లీ స్కూల్, పల్లవి గ్రూప్ సీఈఓ మల్క యశస్వి తెలిపారు.

### ప్రధాని సంకల్పానికి మనము సైతం..

ఈ మేరకు యువ భారతానికి ఆరోగ్యం సిద్ధించాలని, అప్పుడే భారత్ ఆరోగ్యంగా విరాజిల్లుతుంది అని , ఫలితంగా భారతదేశం అద్భుతమైన ప్రగతి సాధించగలుగుతుందని అన్నారు. దేశం కోసం నిరంతరం శ్రమిస్తున్న ప్రపంచ స్థాయి అగ్రనాయకుడు, భారత ప్రధాని నరేంద్ర మోదీ కలలు గంటున్న యువ భారత్ ఆవిష్కృతమవుతుందని అన్నారు.

### దేశంలోనే అతిపెద్ద ఫిట్ నెస్ ప్రోగ్రామ్..

ఆదివారం నాడు నిర్వహించనున్న ఫిట్నెస్ ప్రోగ్రామ్ దేశంలోనే అతిపెద్ద ఫిట్ నెస్ ఈవెంట్ అని, అందుకు యువ భారత్ రన్ ను జయప్రదం చేయాలని ఆయన ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.

### గవర్నర్ , మాజీ వైస్ ప్రెసిడెంట్ , కేంద్రమంత్రులు హాజరు

ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, సినీ ఇండస్ట్రీ నుంచి హీరో శర్వానంద్ సహా, పలువురు ప్రముఖులు పాల్గొనబోతున్నారని తెలిపారు.

### 12 వేల విద్యార్థులతో ఫిట్ నెస్ ప్రోగ్రామ్..

ఈ రన్ లో స్కూల్ విద్యార్థులు, కాలేజీ స్టూడెంట్స్, యువత అంతా కలిసి దాదాపు12 వేల మందికి పైగా పాల్గొనబోతున్నారని, మూడు కేటగిరీల్లో సాగే ఈ రన్ లో జుంబా, యోగా, మెడిటేషన్, ప్లేజోన్ తదితర యాక్టివిటీస్ కూడా ఉన్నాయిని వెల్లడించారు.

# విలీనం పై కంటోన్మెంట్‌లో ఆనందోత్సాహాలు:రాజేష్

- చిరకాల స్వప్నం సాకారం అవుతుంది,''2''తరగతి ప్రజల సంకెళ్లు తెగేను త్వరలో
- సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు విలీనం పై అసెంబ్లీ సాక్షిగా మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి ఆనందమే
- స్థానిక ఎమ్మెల్యే శ్రీ గణేష్, సిఎం రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపుతూ, చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ శ్రేణులు
- త్వరలో ఎంఎంసి కార్పొరేషన్ లో విలీనం కానున్న కంటోన్మెంట్ ప్రాంతం: రాజేష్ యాదవ్

**కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)** సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో ఉన్న ప్రజలు,కాంగ్రెస్ పార్టీ నాయకుల్లో కొత్త జోష్ చేసుకుంది.గత వారం రోజుల క్రితం అసెంబ్లీ సమావేశాల్లో కంటోన్మెంట్ ప్రాంతాన్ని జిహెచ్ఎంసి లో విలీనం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో మంత్రి ప్రసంగం చూస్తేనే అర్థమవుతుందని మేధావులు అభిప్రాయపడుతున్నారు.అలాగే మంత్రి శ్రీధర్ బాబు ప్రకటించిన నేపథ్యంలో,ఈ నిర్ణయానికి మద్దతుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపుతూ వారి చిత్రపటాలకు నిన్న శనివారం ఉదయం సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో ఉన్న అన్ననగర్ చౌరస్తాలో కంటోన్మెంట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత రాజేష్ యాదవ్ మాట్లాడుతూ,ఈ రోజు మన కంటోన్మెంట్ చరిత్రలో చిరస్మరణీయంగామిగిలి పోయే రోజుని కొనియాడారు.ఎన్నో దశాబ్దాలుగా మనం దేనికోసం అయితే పోరాడుతున్నామో,ఏ సమస్యల పై పోరు బాట పట్టామో, వాటినన్నిటికి త్వరలో సమాధానం దొరుకుతుందన్నారు రాజేష్ యాదవ్.విలీనం దిశగా కాంగ్రెస్ సర్కార్ చారిత్రాత్మక అడుగు ముందుకు వేసింది.అదిగాక గడిచిన ఐదు రోజుల క్రితం అసెంబ్లీ సాక్షిగా మంత్రి శ్రీధర్ బాబు చేసిన ప్రకటనతో,కంటోన్మెంట్ లోని సివిల్ ప్రాంతాలు మున్సిపల్ మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనం కావడానికి రాష్ట్ర స్థాయి ప్రక్రియ అంతా కసరత్తు చేస్తోంది.ముఖ్యమంత్రి కి, ఎమ్మెల్యే శ్రీగణేష్ కి బోర్డు పరిధిలో ఉన్న ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను కాంగ్రెస్ శ్రేణులు.మరో విషయం ఏమిటంటే మల్కాజిగిరి ఎంపీ ఉన్నప్పుడు స్థానిక సమస్యలు పై సిఎం కి పూర్తి స్థాయిలో అవగాహన ఉంది.గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఏకైక కాంగ్రెస్ ఎమ్మెల్యే గా గెలిచిన వ్యక్తి శ్రీ గణేష్.శాసనసభ్యులు గా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ఆయన ఎజెండ సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు ని జిహెచ్ఎంసి లో మేర్జ్ చేయాల్సిందే అనే నినాదం.డైనమిక్,డేరింగ్ డాషింగ్ హైదరాబాద్ ఓపెనర్ ఎమ్మెల్యే శ్రీ గణేష్.అలాగే ఆయన గతంలో మౌళిక సమస్యలు,బోర్డు విలీనం పై ధర్న అన్ననగర్ చౌరస్తా నుంచే ప్రారంభించిన విషయాన్ని గుర్తు చేశారు రాజేష్ యాదవ్.అదిగాక అసెంబ్లీలో




కూడా ఈ అంశాన్ని లేవనెత్తారు.గత కొన్ని రోజుల క్రితం కార్ఖన చౌరస్తాలో కూడా వారం రోజుల పాటు నిరాహార దీక్ష చేసినప్పుడు గల్లీ సమస్య ఢీల్లీలో వినిపించేలా ధర్నా చేపట్టారు.విలీనం ప్రక్రియ సఫలీకృతం కావడానికి కారణం స్థానిక ఎమ్మెల్యే శ్రీ గణేష్ సిఎంతో పలు మార్లు భేటీ అవ్వడం.ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించడంతో విలీనం విషయం ముందడుగు వేసింది.బోర్డు పరిధిలో ఉన్న ప్రజలు వివిధ రకాల క్లాసిఫైడ్ భూములు డిఫెన్స్,ఎయిర్ ఫోర్స్ భూముల్లో నివాసాలు ఏర్పాటు చేసుకున్న బడుగు బలహీన వర్గాలకు చెందిన పేదలు ఎలాంటి పరిస్థితులలో ఉన్నారో అందరికి తెలిసిన విషయమే,ఇదే విషయంలో స్థానిక ఎమ్మెల్యే శ్రీ గణేష్ వారికి పూర్తి స్థాయిలో హక్కులు కల్పించే విధంగా చర్యలు చేపడుతున్నారు.ఒక సారి ఈ ప్రాంతాలు విలీనం అయితే,అభివృద్ధికి నిధుల కొరత ఉండదు.కంటోన్మెంట్ బస్తీలలో కూడా పూర్తి స్థాయిలో సిమెంట్ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ,విద్యుత్ సమస్య తీరుతుంది.భవన నిర్మాణాలకు అనుమతులకు ఇబ్బంది ఉండవు.భవిష్యత్తులో సామాన్యులకు ఇబ్బంది లేని నిబంధనలు వస్తాయి.ఇప్పుడు కడుతున్న 3.5 శాతం రిజిస్ట్రేషన్ ఛార్జ్ లు కూడా తగ్గుతాయి.రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే ప్రతి రూపాయి,ప్రతి పథకం నేరుగా పేదవాడి గూటికే చేరుతుంది.

### కేంద్రం నిర్లక్ష్యం తగదు:

కేంద్ర తాస్కరం చేయకుండా, ఇక్కడి ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని,భాజపా మల్కాజిగిరి ఎంపి ఈటెల రాజేందర్ వెంటనే ఆమోద ముద్ర పడేలా కృషి చేయాలని కంటోన్మెంట్ బోర్డు పరిధిలో ఉన్న ప్రజలు కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి సెక్రటరీ ఎస్.రాజేష్ యాదవ్,కంటోన్మెంట్ మూడో వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేష్ యాదవ్, అన్ననగర్ మురళీ,మడ్ ఫోర్డ్ శంకర్,బాలంరాయ్ వినోద్, వినోద్ శివరాత్రి,జమీల్ బాయ్,అస్లర్ బాయ్,బాలంరాయ్ మహేష్,దర్గ రవి,ఇటుక గోపి,శ్రీనివాస్ గౌడ్, శ్రీమతి శైలజా, లయన్ వెంకట్,సెంట్రింగ్ మహేందర్, పెద్ద నాగరాజ్, ఆదిత్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కంటోన్మెంట్ కి “20”కోట్లు రానున్నాయి:భానుక నర్మదా

- 2,3 గంటల పాటు బోర్డు సమావేశం సుధీర్ఘంగా జరిగింది
- ఎమ్మెల్యే శ్రీ గణేష్ పలు కీలక అంశాలపై తప్పుబట్టారు.?
- ఎంపీ చోరవతో త్వరలో ఇరవై కోట్ల రూపాయలు బోర్డు ఖజానాకు చేరనున్నాయి: సివిల్ మెంబర్
- భవన నిర్మాణాల పై జిహెచ్ఎంసి తరహాలో ముందుకు పోవాలి: బ్రిగేడియర్ రాజీవ్
- బోర్డు ఉద్యోగులు భీమా పథకం కింద అరవై శాతం కేంద్రంనలప్తై శాతం ఎంప్లాయీస్ భరించాలని సమావేశంలో నిర్ణయం
- బిల్డింగ్ బైలాస్ పై మరో సారి చర్చ,ఎఫ్ఎస్ఐ పెంపు పై కసరత్తు.?
- కంటోన్మెంట్ లీగల్ సెల్ పని తీరును తప్పుబట్టారు: ఎమ్మెల్యే శ్రీ గణేష్.




**కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)** సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డులో నిన్న శనివారం ఉదయం సాధారణ బోర్డు సమావేశం జరిగింది.ఈ సమావేశంలో కంటోన్మెంట్ బోర్డు అధ్యక్షుడు,బ్రిగేడియర్ రాజీవ్ అధ్యక్షతన నిర్వహించారు.అలాగే ఈ సమావేశానికి కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు.ఎమ్మెల్యే పలు సమస్యలను బోర్డు సమావేశంలో బోర్డు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.ముఖ్యంగా నియోజకవర్గంలో మంచినీటి సరఫరా మెరుగు కోసం కొత్త పవర్ బోర్ వెల్ లను వేయాలని,పాత బోర్ వెల్ లను రిపేరు చేసి పాడైపోయిన మోటార్ల స్థానంలో కొత్త మోటార్లను జత చేసి,ప్రజలకు నీటి ఎద్దడి లేకుండా చూడాలని కోరారు. కంటోన్మెంట్ బోర్డు స్థలాలను చూపిస్తే రాష్ట్ర ప్రభుత్వం నియోజకవర్గంలో(సామాజిక భవనాలు)కమ్యూనిటీ హాళ్ళ నిర్మాణానికి సిద్ధంగా ఉందని, కంటోన్మెంట్ ప్రాంతంలో ఏర్పాటు చేసే ప్రకటనల హోర్డింగుల విషయంలో చిరు వ్యాపారులకు తక్కువ రేట్లు ఉండేలా చూడాలని,అధిక రేట్లు కోడ్ చేసి వారిని ఇబ్బంది పెట్టవద్దని,రామన్న కుంట చెరువు అభివృద్ధికి త్వరగా ఎన్వోసి ఇవ్వాలని అధ్యక్షుడు రాజీవ్ ని కోరారు. ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం ద్వారా ఇళ్ళు,స్థలాలు కోల్పోతున్న వారికి మెరుగైన పరిహారం అందించాలని, ఎన్ని అడుగుల మేర విస్తరిస్తున్నారో భూ నిర్వాసితులకు అవగాహన కల్పించాలని అసెంబ్లీలో ఎమ్మెల్యే ప్రభుత్వ దృష్టికి తెచ్చినందుకు భూ నిర్వాసితులు బోర్డు కార్యాలయంలో ఎమ్మెల్యే శ్రీగణేష్ ను అభినందించడంతో నియోజకవర్గ ప్రజల పక్షాన అసెంబ్లీలో మాట్లాడడం తన బాధ్యత అని వారితో చిట్ చాట్ చేసిన ఎమ్మెల్యే.ఈ సమావేశంలో కంటోన్మెంట్ బోర్డు సిఇఓ అరవింద్ కుమార్ ద్వివేది,బోర్డ్

ఈటల రాజేందర్ దృష్టికి తీసుకెళ్లడంతో,ఆయన సానుకూలంగా స్పందించి ఎంపీ లేఖలో స్థానిక సమస్యలు పై రక్షణ మంత్రిత్వ శాఖ డైరెక్టర్ జనరల్ కి వివరించారు. ఆయన ప్రిన్సిపాల్ డైరెక్టర్ కి పంపగా,యుద్ధప్రాతిపదికన పిడీ సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు సిఇవో అరవింద్ కుమార్ ద్వివేజ్ ని స్థానికంగా నెల కొన్న సమస్యలు పై నివేదిక పంపాలని సూచించారు.ఈ అంశంపై నిన్న బోర్డు సమావేశంలో చర్చకు రావడం విశేషం. అయితే సివిల్ మెంబర్ భానుక నర్మదా మాట్లాడుతూ మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ చోరవతో ఉన్నతాధికారులు స్పందించడం,అలాగే నిన్నటి బోర్డు సమావేశంలో సిఇవో అరవింద్ కుమార్ ద్వివేజ్ వీలైనంత త్వరగా నివేదిక పంపుతున్నట్లు తెలపడం చాలా సంతోషంగా ఉందన్నారు.మరో విషయం ఏమిటంటే సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డుకి ఒకటి రెండు నెలల్లో ఇరవై కోట్లు రూపాయలు రాబోతున్నాయి. ఎనిమిది వార్డుల్లో తలెత్తుతున్న సమస్యలు పై ఖర్చు చేయనున్నట్లు నామినేటెడ్ సభ్యురాలు భానుక నర్మదా విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. అలాగే ఆమె మాట్లాడుతూ ఉద్యోగుల ఆరోగ్య



కార్యనిర్వహణాధికారి హాని తదితరులు పాల్గొన్నారు.

### రక్షణ మంత్రిత్వ శాఖ నుంచి”20”కోట్లు రాబోతున్నాయి:నర్మదా.

సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో నెల కొన్న మౌళిక సమస్యలను పరిష్కరించడానికి త్వరలో మినిస్టర్ ఆఫ్ డిఫెన్స్ నుంచి ఇరవై కోట్ల రూపాయలు బోర్డు ఖాతాలో జమ అవుతున్నట్లు బోర్డు నామినేటెడ్ సభ్యులు భానుక నర్మదా తెలిపారు.ముఖ్యంగా సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు సమస్యలు తాండవం ఆడుతున్న నేపథ్యంలో మల్కాజిగిరి ఎంపీ

భద్రత కోసం భీమా సౌకర్యం కల్పిస్తున్నట్లు,దానిలో అరవై శాతం బోర్డు, ఇరవై శాతం ఎంప్లాయిస్ భరించాలని, మరో విషయం ఏమిటంటే పోరుగు సేవలు విషయంలో కూడా చర్చించినట్లు,బోర్డులో పర్మినెంట్ ఉద్యోగులు సంఖ్య గణనీయంగా తగ్గుతుందని అందుకే పోరుగు సేవలు ఉపయోగించుకోవాలని, బిల్డింగ్ బైలాస్ పై త్వరలో ఓ క్లారిటీ రాబోతున్నట్లు నర్మాద పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ ప్రతినిధి పరుశు రాం,బి.ఎన్.శ్రీనివాస్,విజయ రామారావు,రవి,మహిళ నేతలు తదితరులు పాల్గొన్నారు.

## గరుడాద్రి వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో మహా అన్న ప్రసాదం వితరణ



**విశాఖపట్నం (ప్రశ్న న్యూస్)** ఆరోగ్యమే మహాభాగ్యం వైద్య శిబిరం 65 వ వార్డు బానోజీ తోట వాంబే కాలనీ గరుడాద్రి కొండపై వెలసిన శ్రీదేవి భూదేవి సమేత వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రతి శనివారం నిర్వహించే అన్న ప్రసాద వితరణ ఈ రోజు బస అప్పలరాజు, అరుణ, గుజ్జు వెంకటరమణ, వెంకటలక్ష్మి, జయ కృష్ణారెడ్డి, హర్షిణ, ప్రవల్లిక, తియాన్న వెంకట సాయి వారి ఆర్థిక సహాయంతో అన్న ప్రసాద వితరణ జరిగినది. శ్రీ వెంకటేశ్వర చారిటబుల్ ట్రస్ట్ వారి సౌజన్యంతో ఆరోగ్యమే మహాభాగ్యం లో భాగంగా ఉచిత వైద్య శిబిరం ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల ఆధ్వర్యంలో ఆలయ చైర్మన్ దొడ్డి రమణ నేతృత్వంలో ప్రతి ఒక్కరికి ఉచితంగా వైద్య సేవలు అందించాలని దృక్పథంతో అందరికీ ఉచిత వైద్యం పుష్పగిరి కంటి హాస్పటల్ మేడ్ కోవర్ హాస్పిటల్ వీడెంటల్ వారి సౌజన్యంతో నియోజకవర్గ ప్రజలకు ఉచితముగా వైద్య శిబిరం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో విజయకుమార్ నాయక్ నేషనల్ వైస్ చైర్మన్ హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ ఫర్ జస్టిస్,దేవి శ్రీదేవి ఎంటర్ప్రైజెస్ ప్రొప్రైటర్ డి హెచ్ సుధాకర్, గౌరుసు రామలక్ష్మి, తిప్పల స్వాతి, పప్పల ఆదిలక్ష్మి, పూడి శాంతి, జీవన్ జ్యోతి,పెంటకోటరాజు,జగదీష్,ఉషారాణి ఆలయ కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# మళ్లీ రామరాజ్యం రావాలి

### వైయస్సార్సీపి సమన్వయకర్త వాసుపల్లి

- 33వార్డు శ్రీరామనవమి వేడుకల్లో పల్లకినెత్తుకున్న మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి



**విశాఖపట్నం (ప్రశ్న న్యూస్)** రాష్ట్రంలో దుష్ట పరిపాలనకు విముక్తి జరిగి ప్రజలు కోరుకునే విధంగా మళ్లీ రామరాజ్యం రావాలని వైయస్సార్సీపీ సమన్వయకర్త దక్షిణ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు33వ వార్డు అల్లిపురం కుమ్మర వీధిలో జరిగిన శ్రీరామనవమి వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని స్వామివారి పల్లకి ఊరేగింపులో భక్తులతో పాటు పల్లకిని ఊరేగించారు. ఈ సందర్భంగా వాసుపల్లి మాట్లాడుతూ ఇచ్చిన మాట తప్పని శ్రీరామచంద్రస్వామి రాజ్యంలో ప్రజలను సుఖశాంతులతో జీవించే వారన్నారు.నేడు కూటమి ప్రభుత్వంలో దుష్టసంరక్షణ జరగాల్సిన అవసరం ఉందన్నారు. 33వ వార్డులో ఘనంగా జరిగిన శ్రీ సీతారాముల కళ్యాణం వేడుకల్లో తాను కూడా భాగస్వామి అవ్వడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. దేశవ్యాప్తంగానే కాకుండా ప్రపంచ దేశాలలో కూడా శ్రీరామ నామ సంకీర్తనతో మార్మోగుతున్నాయన్నారు. తమ అధినేత జగన్మోహన్ రెడ్డి కుటుంబానికి శ్రీరాముని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. అలాగే వైఎస్ఆర్సిపి కుటుంబ సభ్యులకు దక్షిణ నియోజకవర్గ ప్రజలకు వాసుపల్లి గణేష్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 33 వ వార్డు ప్రెసిడెంట్ ముత్తాబత్తుల రమేష్, మాజీ కార్పొరేటర్ పచ్చిరపల్లి రాము,జిల్లా జనరల్ సెక్రటరీ గణగాళ్ల రామరాజు, వార్డు నాయకులు మహిళ నేతలు స్థానిక మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దేశానికి సైనికుడు..

# సమాజానికి పాత్రికేయుడు

- గంట్ల శ్రీను బాబుని ఘనంగా సన్మానించిన తోటి పాత్రికేయ మిత్రులు
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేతుల మీదుగా వరుసగా మూడువ ఉగాది పురస్కారం అందుకున్న గంట్ల
- దేశానికి సైనికుడు.. సమాజానికి పాత్రికేయుడు
- కష్టాల్లో ఉన్న జర్నలిస్టులకి ఆపద్బాంధవుడు గంట్ల శ్రీనుబాబు



**విశాఖపట్నం (ప్రశ్న న్యూస్)** కష్టాల్లో ఉన్న జర్నలిస్టుల్ని గుర్తించి వారికి తగిన సహాయం అందేలా చేసి, వారిలో మనోధైర్యం నింపడం ఒక గొప్ప అనుభూతినిస్తుందని గంట్ల శ్రీనుబాబు పేర్కొన్నారు. ప్రజా సమస్యలను గొంతుకగా మారి, వ్యవస్థలను ప్రశ్నించే ధైర్యమే జర్నలిజం. ఒక సామాన్య వ్యక్తిగా కెరీర్ను ప్రారంభించి, అసాధారణమైన సామాజిక శక్తిగా ఎదిగే అద్భుత అవకాశం ఈ రంగం సొంతమని శ్రీనుబాబు పేర్కొన్నారు.తన సొంత నిధుల నుండి లక్షల రూపాయలు ఖర్చు చేసి అవసరమైన వారికి సహాయం అందించడం ద్వారా ఆయన సహృదయతను చాటుకున్నారు. అకాల మరణం చెందిన జర్నలిస్టుల కుటుంబాలకు భరోసాగా నిలవడం, వారి పిల్లల విద్య కోసం సహాయం చేయడం ఆయనకు నిత్యకృత్యంగా మారింది.సేవే లక్ష్యంగా, సహచరుల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న గంట్ల శ్రీనుబాబు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ఇంకా మరెందరో జర్నలిస్టులకు అండగా నిలవాలని జర్నలిస్టు వర్గాలు ఆకాంక్షిస్తున్నాయి. ఇటీవలే నారా చంద్రబాబునాయుడు చేతుల మీదుగా వరుసగా మూడువ ఉగాది పురస్కారం అందుకున్న గంట్ల శ్రీను బాబుకి శు భాకాంక్షలు తెలియజేస్తూ. గంట్ల శ్రీను బాబుకి ఘనంగా సన్మానం చేసిన తోటి జర్నలిస్టులు .ఈ కార్యక్రమంలో ఫైవ్ మ్యాన్ కమిటీ పక్కి రమేష్,సింహాద్రి,కాళ్ళ వినయ్, గౌతమ్, ఇచ్చాపురం.వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ముత్యాల తలంబ్రాల ఊరేగింపు



**తిరుపతి(ప్రశ్న న్యూస్)** శ్రీ కోదండరామాలయంలో శ్రీ సీతారాముల కల్యాణాన్ని పురస్కరించుకుని శనివారం ఉదయం ముత్యాల తలంబ్రాల ఊరేగింపు ఘనంగా జరిగింది. ముందుగా టిటిడి పరిపాలనా భవనంలోని ఖజానా విభాగంలో టిటిడి అధికారులు ముత్యాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ముత్యాలను ఊరేగింపుగా తీసుకొచ్చి శ్రీ కోదండరామాలయ ప్రధాన అర్చకులు ఆనందకుమార్ దీక్షితులకు అందించారు. అక్కడినుండి అంబారీపై ముత్యాలను ఊరేగింపుగా తీసుకెళ్లారు. ఈ ఊరేగింపు తీర్థకట్ట వీధి, గాంధీ రోడ్డు, శ్రీగోవిందరాజస్వామివారి ఆలయ దక్షిణ మాడ వీధి, బజారు వీధి గుండా ఆలయానికి చేరుకుంది. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో నాగరత్న, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ సురేష్ , ఇతర అధికారులు, శ్రీవారి సేవకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ధ్వజారోహణంతో వైభవంగా చంద్రగిరి శ్రీ కోదండరామాలయ బ్రహ్మోత్సవాలు ప్రారంభం



చంద్రగిరి(ప్రశ్న న్యూస్) శ్రీకోదండరామస్వామివారి ఆలయంలో శనివారం ఉదయం ధ్వజారోహణంతో వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు.ఇందులో భాగంగా సకలదేవతలను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానిస్తూ ఉదయం 8 నుండి 8.45 గంటల మధ్య ధ్వజారోహణం ఘట్టాన్ని నిర్వహించారు. ఇందులో గరుత్మంతుని చిత్రంతో కూడిన ధ్వజపటానికి అర్చకులు ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం అర్చకుల వేదమంత్రోచ్చారణలు, భక్తుల రామనామస్మరణ మధ్య ధ్వజపటాన్ని ధ్వజస్తంభంపైకి అధిష్టింపచేశారు. కంకణభట్టార్ శ్రీనివాసభట్టార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ జ్ఞాన ప్రకాష్, టెంపుల్ ఇన్స్పెక్టర్ దినేష్, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## వేణుగానాలంకారంలో శ్రీ రామచంద్రమూర్తి అభయం



ఒంటిమిట్ట(ప్రశ్న న్యూస్) శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండో రోజు శనివారం ఉదయం వేణుగానాలంకారంలో స్వామివారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో భక్తులకు అభయమిచ్చారు.ఉదయం 7.30 గంటల నుండి స్వామివారి ఊరేగింపు వైభవంగా జరిగింది. భక్తజన బృందాలు చెక్క భజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళ వాయిద్యాల నడుమ స్వామివారి ఊరేగింపు కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు.ఉదయం 11 గంటలకు ఆలయంలో స్నపన తిరుమంజనం వేడుకగా నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, చందనంతో స్వామి, అమ్మవార్లకు అభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో ప్రశాంతి, ఆలయ సూపరింటెండెంట్ హనుమంతయ్య, ఆలయ ఇన్స్పెక్టర్ నవీన్, ఆలయ అర్చకులు విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## మంగళగిరి-తాడేపల్లి నగర పాలక సంస్థ పరిధి లో విస్తృత పరిశుభ్రత, అభివృద్ధి కార్యక్రమాలు

- జీరో వ్యస్ట్ ఇన్‌స్టిట్యూషన్స్ లక్ష్యంతో మంగళగిరి తాడేపల్లి నగర పాలక సంస్థ పరిధిలో పలు కార్యక్రమాలు
- పార్కులు, సి & డి వేస్ట్ ప్లాంట్, ఆర్.ఆర్.ఆర్ కేంద్రాల ప్రారంభం.



**మంగళగిరి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వారు ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం సందర్భంగా, మంగళగిరి–తాడేపల్లి నగర పాలక సంస్థ పరిధిలో పలు అభివృద్ధి పరిశుభ్రత కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడినవి.ఈ కార్యక్రమాల భాగంగా కొత్తపేటలోని బీఆర్ నగర్ పాఠశాల ఆవరణ లో , జీరో వ్యర్థాల డ్రైవ్ నిర్వహించబడింది. వీవర్స్ కాలనీ ప్రాంతంలో గృహ స్థాయిలో వ్యర్థాల వర్గీకరణ కంపోస్టింగ్ పై ప్రజలకు విస్తృత అవగాహన కార్యక్రమం చేపట్టబడింది. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.తదుపరి సుమారు రూ.15.50 లక్షల అంచనా వ్యయంతో అభివృద్ధి చేయబడిన బ్యాంక్ కాలనీ నందు గల శ్రీ వేముల పల్లి శ్రీ కృష్ణ మునిసిపల్ పార్క్‌ను పునఃప్రారంభించారు. ఈ కార్యక్రమం లో అడిషనల్ కమీషనర్ శకుంతల, డిప్యూటీ కమీషనర్ శ్రీకాంత్ ,అసిస్టెంట్ కమీషనర్ పి శ్రీనివాసరావు, సెక్రటరి శ్రీనివాసరావు, గుంటూరు పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ ఆరుద్ర భూలక్ష్మి, టిటిడి బోర్డు మెంబర్ తమ్మిశెట్టి జానకి దేవి, షేక్ రియాజ్, గోవాడ దుర్గారావు, పాఠశాల విద్యార్థులు మెప్మా సిబ్బంది, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

## ధాన్యం కొనుగోలులో రైతులు

# దళారులను ఆశ్రయించ వద్దు

- అకాల ,వడగండ్ల వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి
- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్




మెదక్ ప్రతినిధి ((ప్రశ్న న్యూస్ ) యాసంగి వరి ధాన్యం కొనుగోలుకు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారుల ఆదేశించారు.శనివారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సివిల్ సప్లై, వ్యవసాయ, పోలీస్, గ్రామీణ అభివృద్ధి, రెవెన్యూ, రవాణా, రైస్ మిల్లర్ అసోసియేషన్ యాజమాన్యాలతో యాసంగి వరి ధాన్యం కొనుగోలుపై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోలు లో రైతులు దళారులను ఆశ్రయించవద్దన్నారు. ప్రభుత్వశీ ఒక క్వింటాల్ ఏ గ్రేడ్ ధాన్యానికి 2,389 ,సాధారణ రకానికి 2,369 గా నిర్ణయించిందన్నారు. ఏప్రిల్ 1 నుంచి ధాన్యం కొనుగోలు కేంద్రాలు పెద్ద ఎత్తున ప్రారంభించాలని పిలుపునిచ్చారు. యాసంగి సీజన్ కు 4'45'466 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించడానికి లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. జిల్లావ్యాప్తంగా 413 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అందులో ఐకెపి 154, పిఎసిఎస్ 224, డీసీఎంఎస్ 9, ఎఫ్ పి ఓ 26 , మొత్తం 413 కేంద్రాలు ప్రారంభం కానున్నాయి అన్నారు.రైతుల వద్ద ధాన్యాన్ని చివరి గింజ వరకు కొంటామన్నారు. ధాన్యం కొనుగోలులో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. వడగండ్లు, అకాల వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. టార్పాలిన్ కవర్లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు.సరైన తేమశాతాన్ని నమోదు చేసి, ట్యాబ్ ఎంట్రీ చేయాలన్నారు. ప్యాడి క్లీనర్లు అందుబాటులో ఉన్నాయని, ప్యాడి క్లీనలలో సమస్యల తలెత్తితే ఉన్నత అధికారులకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, అదనపు ఎస్పీ మహేందర్, మెదక్ ఆర్డిఓ రమాదేవి, గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ అధికారి... దేవ్ కుమార్.. జిల్లా సివిల్ సప్లై అధికారి. నిత్యానంద్ , సివిల్ సప్లై మేనేజర్. జగదీష్. ట్రాన్స్పోర్ట్ అధికారినీ.. శ్రీలేఖ తదితరులు పాల్గొన్నారు.

## సంచలనం సృష్టించిన వృద్ధులపై

# దాడి కేసు ఛేదన

- 4 తులాల బంగారం రికవరీ, వాహనం స్వాధీనం
- ముసుగు ధరించి దాడి... 48 గంటల్లోనే నిందితుడు అరెస్ట్
- ప్రత్యేక బృందాలతో వేగవంతంగా కేసు ఛేదించిన పోలీసులు
- మెదక్ జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస్ రావు,





**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )** శంకరంపేట–ఆర్ మండలంలోని జంగరాయి గ్రామంలో వృద్ధ దంపతులపై పట్టపగలు దాడి చేసి దోపిడీకి పాల్పడిన సంచలన కేసును పోలీసులు ఛేదించారు. ఈ ఘటనలో నిందితుడిని అరెస్టు చేసి, అతని వద్ద నుంచి సుమారు 4 తులాల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు.పోలీసుల వివరాల ప్రకారం... జంగరాయి గ్రామానికి చెందిన తమ్మల నర్సింలు (48) ఫిర్యాదు మేరకు ఈ నెల 25న మధ్యాహ్నం 1:30 గంటల సమయంలో గుర్తుతెలియని వ్యక్తి ముఖానికి ముసుగు ధరించి వారి ఇంట్లోకి చొరబడ్డాడు. ఇంట్లో ఉన్న వృద్ధ దంపతులు తమ్మల అంజయ్య (85), సావిత్రమ్మ (80)పై ఇనుప రాడ్డుతో దాడి చేసి, వారి ఒంటిపై ఉన్న బంగారు ఆభరణాలను దోచుకెళ్లాడు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.ఈ కేసును సీరియస్‌గా తీసుకున్న జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస్ రావు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తును వేగవంతం చేశారు. సాంకేతిక ఆధారాలు, నిఘా సమాచారంతో నిందితుడిని గుర్తించారు. శనివారం (28న) ఉదయం 9 గంటలకు తూప్రాన్ బస్ స్టాప్ వద్ద వరిగే వెంకట నారాయణ (40)ను అదుపులోకి తీసుకున్నారు. ఇతడు నాగిరెడ్డిపేట మండలం, కామారెడ్డి జిల్లా వాసి కాగా, ప్రస్తుతం తూప్రాన్‌లో నివాసం ఉంటున్నాడు.నిందితుడి వద్ద నుంచి 2 తులాల బంగారు పుస్తెల తాడు, 1 తులాల గొలుసు, అర్థ తులం బంగారు ఉంగరం, అలాగే నేరానికి వినియోగించిన ఎూా శూ వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. మొత్తం సుమారు 4 తులాల బంగారం రికవరీ చేసినట్లు పోలీసులు తెలిపారు.దర్యాప్తులో నిందితుడు అప్పులు తీర్చుకోవడం కోసం సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో ఈ దోపిడీకి పాల్పడినట్లు వెల్లడైంది. బాధితులు తనకు పరిచయం ఉన్న బంధువులేనని తెలిసినా, ఇంట్లో ఎవరూ లేని సమయాన్ని గమనించి పథకం ప్రకారం నేరానికి పాల్పడినట్లు పేర్కొన్నారు.జిల్లా ఎస్పీ పర్యవేక్షణలో అదనపు ఎస్పీ మహేందర్, తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్ సూచనలతో రామాయంపేట సీఐ వెంకట్ రాజా గౌడ్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు కృషి చేసి కేసును ఛేదించాయి. కేసును త్వరితగతిన ఛేదించిన పోలీసు బృందాన్ని ఎస్పీ అభినందించి ప్రశంస పత్రాలు, నగదు బహుమతులు అందజేశారు.ఇలాంటి ఘటనల నేపథ్యంలో ప్రజలు అపరిచితులపై నమ్మకం ఉంచకుండా అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ సూచించారు.

## జై జనసేన క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మంత్రి తుమ్మల




**ఖమ్మం (ప్రశ్న న్యూస్)** నూతనంగా ప్రారంభించిన జై జనసేన ఇంగ్లీష్ దినపత్రిక క్యాలెండర్ ను ఎడిటర్ పూనెం ప్రదీప్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయ ప్రాంగణంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్. తెల్లం వెంకట్రావు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పత్రికా రంగంలో ఇప్పుడు చాలా మార్పులు వచ్చాయని సమాచారం వెంటనే అందరికీ చేరడంతో పాటు నిర్దిష్ట సమాచారం ఇవ్వడానికి పత్రిక యజమాన్యాలు ఎంతో కృషి చేస్తున్నాయి అన్నారు. తెలంగాణలో ఇంగ్లీష్ పేపర్ల సంఖ్య మరింత జరగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సమీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆ చిత్రాల రికార్డును
# బద్దలుకొట్టిన 'ధురంధర్'



ధురంధర్-2 చిత్రం వసూళ్లలో దూసుకుపోతోంది. ఈ చిత్రం ఇప్పటి వరకు రూ.1,128 కోట్లు గ్రాస్ వసూళ్లు చేసినట్లు ట్రేడ్ వర్గాలు అంచనా వేశాయి. సినిమా విడుదలైన పదిరోజుల్లోనే ఈ స్థాయిలో కలెక్షన్లు వసూలు చేయడం గమనార్హం. దేశవ్యాప్తంగా ఇప్పటి వరకు 18,456 షోలు పడ్డాయి. ధురందర్, ధురందర్-2 రెండు సినిమాలు కలిపి దంగల్, బాహుబలి, పుష్ప చిత్రాల జీవితకాల కలెక్షన్లను దాటాయి. ధురంధర్-2 తొమ్మిదో రోజు హిందీలో రూ.41.55 కోట్లు, తెలుగులో రూ.2.85 కోట్ల వసూళ్లు రాబట్టింది. అదే సమయంలో బాహుబలి-2, పుష్ప-2 చిత్రాలతో పోలిస్తే మాత్రం ధురంధర్-2 చాలా వెనుకబడి ఉంది. కానీ చిత్రం విడుదలై పది రోజులు మాత్రమే కావడంతో ఆ చిత్రాలను అధిగమించడానికి అవకాశాలు ఉన్నాయని సినీ పండితులు భావిస్తున్నారు. బాహుబలి-2 రూ.1,810 కోట్లు, పుష్ప-2 రూ.1,800 కోట్ల వసూళ్లు రాబట్టాయి. ఇక ప్రపంచవ్యాప్తంగా అత్యధిక వసూళ్లు రాబట్టిన భారతీయ సినిమా దంగల్. ఈ చిత్రం రూ.2,024 కోట్ల వసూళ్ళు సాధించి రికార్డును అలాగే పదిలపరుచుకుంది. మిగిలిన అన్ని సినిమాలు టిక్కెట్ ధరలను పెంచి విడుదల కాగా, ధురంధర్ మాత్రం టిక్కెట్ ధరలు పెంచకుండానే వసూళ్లను సాధిస్తుండటం గమనార్హం.

## పెళ్లి తర్వాత కూడా
# రష్మిక హవా



నేషనల్ క్రష్ రష్మిక మంధాన ప్రస్తుతం తన కెరీర్‌లో అగ్రస్థానంలో కొనసాగుతోంది. వ్యక్తిగత జీవితంపై ఎన్ని ఊహాగానాలు వచ్చినా, సినిమాల విషయంలో మాత్రం ఆమె ఎక్కడా తగ్గే ప్రసక్తే లేదని తన వరుస ప్రాజెక్టులతో క్లారిటీ ఇస్తుంది. సాధారణంగా హీరోయిన్లు పెళ్లి తర్వాత కెరీర్ వేగం తగ్గించుకుంటారు. కానీ రష్మిక మాత్రం అందుకు పూర్తి భిన్నంగా ముందుకు దూసుకెళ్తోంది. ప్రస్తుతం రష్మిక చేతిలో ఉన్న ప్రాజెక్టులు చూస్తే, రాబోయే రెండేళ్లు బాక్సాఫీస్ వద్ద ఆమె ఆధిపత్యం కొనసాగడం ఖాయంగా కనిపిస్తోంది. ముఖ్యంగా పాన్ ఇండియా స్థాయిలో ఆమె క్రేజ్ గణనీయంగా పెరిగింది. ఇప్పటికే పుష్ప3లో శ్రీవల్లి పాత్రతో మళ్లీ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. సుకుమార్ దర్శకత్వంలో, అల్లు అర్జున్ హీరోగా తెరకెక్కుతున్న ఈ సినిమా మీద భారీ అంచనాలు నెలకొన్నాయి.అంతేకాదు, అల్లు అర్జున్- అట్లీ కాంబినేషన్‌లో రూపొందనున్న భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో కూడా రష్మిక పేరు వినిపిస్తోంది. ఈ ప్రాజెక్ట్ కన్ఫర్మ్ అయితే ఐకాన్ స్టార్‌తో ఆమెకు హ్యాట్రిక్ మూవీ అవుతుంది. టాలీవుడ్‌తో పాటు బాలీవుడ్‌లో కూడా రష్మిక జోరు తగ్గడం లేదు. యానిమల్ సినిమాతో సంచలన విజయాన్ని అందుకున్న ఆమె, దాని సీక్వెల్ యానిమల్ పార్క్‌లో మరోసారి గీతాంజలి పాత్రలో కనిపించనుంది. ఇందులో రణ్‌బీర్ కపూర్‌తో కలిసి ఆమె నటనపై అభిమానులు భారీ అంచనాలు పెట్టుకున్నారు. ఇక 'కాక్టెయిల్ 2' వంటి ప్రాజెక్టులతో హిందీ ప్రేక్షకులను మరోసారి అలరించేందుకు సిద్ధమవుతోంది.గ్లామర్ పాత్రలకు మాత్రమే పరిమితం కాకుండా, రష్మిక ఇప్పుడు విభిన్న కథలతో ముందుకు వస్తోంది. 'మైసా', 'రణబాలి' వంటి చిత్రాల్లో కొత్త తరహా పాత్రలతో తన నటనలోని మరో కోణాన్ని చూపించనుంది. ప్రత్యేకంగా 'రణబాలి'లో విజయ్ దేవరకొండతో కలిసి నటించబోతుండటం అభిమానుల్లో ఆసక్తిని పెంచుతోంది. ఈ జోడీ మళ్లీ తెరపై కనిపించబోతుండటంతో ఈ ప్రాజెక్ట్‌కు ప్రత్యేక క్రేజ్ ఏర్పడింది. పెళ్లి తర్వాత కెరీర్ స్లో అవుతుందని అనుకునే ట్రెండ్‌ను రష్మిక పూర్తిగా మార్చేస్తోంది. భారీ సినిమాలు, పాన్ ఇండియా ప్రాజెక్టులు, విభిన్న పాత్రలు కలిసి ఆమెను ఇండియన్ సినిమా టాప్ హీరోయిన్‌గా నిలబెడుతున్నాయి. ఏది ఏమైన , స్టార్‌డమ్ తగ్గకుండా, మరింత ఎత్తుకు తీసుకెళ్లే దిశగా రష్మిక ముందుకు సాగుతోంది. రాబోయే కాలంలో బాక్సాఫీస్‌ను షేక్ చేసే సినిమాలతో ఆమె పేరు మరింత మోగడం ఖాయంగా కనిపిస్తోంది

## వాలీబాల్ నేపథ్యంలో
# వరుణ్ తేజ్ 'బరి'
### క్లాప్ కొట్టిన పవన్ కల్యాణ్






మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ కథానాయకుడిగా నటిస్తున్న కొత్త సినిమా శనివారం హైదరాబాద్‌లో ఘనంగా ప్రారంభమైంది. 'బరి' అనే టైటిల్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, పవర్ స్టార్ పవన్ కల్యాణ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముహూర్తపు సన్నివేశానికి ఆయన క్లాప్ కొట్టి సినిమాను లాంఛనంగా ప్రారంభించారు. హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోస్‌లో పూజా కార్యక్రమాలతో ఈ వేడుక జరిగింది. ఈ సినిమాకు వరుణ్ తేజ్ సోదరి నిహారిక కొణిదెల నిర్మాతగా వ్యవహరించడం విశేషం. తన సొంత నిర్మాణ సంస్థ పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్‌పై ఆమె ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 'కమిటీ కుర్రాళ్లు' చిత్రంతో గుర్తింపు పొందిన యదువంశీ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. గ్రామీణ నేపథ్యంలోని వాలీబాల్ క్రీడ ఆధారంగా ఈ సినిమాను హై-వోల్టేజ్ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందించనున్నట్లు చిత్ర యూనిట్ తెలిపింది. ప్రస్తుతం వరుణ్ తేజ్ 'కొరియన్ కనకరాజు' అనే హారర్ కామెడీ సినిమా షూటింగ్‌లో చివరి దశలో ఉన్నారు. ఆ ప్రాజెక్ట్ పూర్తయిన వెంటనే 'బరి' చిత్రీకరణలో పాల్గొంటారు. ఈ సినిమాను తెలుగుతో పాటు హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో పాన్ ఇండియా స్థాయిలో 2027 సంక్రాంతికి విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. మిగిలిన నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను త్వరలో వెల్లడించనున్నారు.


# మోనాలిసాపై పరువు నష్టం దావా వేస్తా
## దర్శకుడు సనోజ్ మిశ్రా





కుంభమేళా సమయంలో ఒక్క ఫొటోతో రాత్రికి రాత్రే సెన్సేషన్ అయిన మోనాలిసా స్టోరీ రోజుకో మలుపు తిరుగుతోంది. సంచార తెగకు చెందిన ఒక పేద కుటుంబం నుంచి వచ్చిన ఆమె... ఏకంగా సినీ రంగంలోకే అడుగుపెట్టేసింది. అయితే, ఫర్మాన్ ఖాన్‌ను మోనాలిసా భోంస్లే ప్రేమించి, పోలీసుల సమక్షంలో వివాహం చేసుకోవడంతో కథ కీలక మలుపు తీసుకుంది. ఆమెకు హీరోయిన్‌గా అవకాశం ఇచ్చిన దర్శకుడు సనోజ్ మిశ్రా ఈ పెళ్లిని తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ వివాహం చట్టబద్ధంగా చెల్లదని ఆయన చేసిన వ్యాఖ్యలు ఇద్దరి మధ్య చిచ్చు పెట్టాయి. సరోజ్ మిశ్రా వ్యాఖ్యలపై కేరళలో జరిగిన విలేకరుల సమావేశంలో మోనాలిసా ఘాటుగా స్పందించారు. సినిమా షూటింగ్ సమయంలో ఆయన తన పట్ల అసభ్యంగా ప్రవర్తించాడని, లైంగికంగా వేధించాడని సంచలన ఆరోపణలు చేశారు. తన తొలి సినిమా అవకాశం కావడంతో కుటుంబ సభ్యుల సూచన మేరకు అప్పట్లో మౌనంగా ఉన్నానని, కానీ ఇప్పుడు నిజం బయటపెడుతున్నానని ఆమె పేర్కొన్నారు. మరోవైపు, మోనాలిసా ఆరోపణలను సనోజ్ మిశ్రా పూర్తిగా కొట్టిపారేశారు. ఆమె కుటుంబ సభ్యులు ఇప్పటికీ తన ఇంట్లోనే ఉంటున్నారని, కేవలం పెళ్లిని వ్యతిరేకించినందుకే తనపై కక్షగట్టి ఇలాంటి తప్పుడు ఆరోపణలు చేస్తోందని మండిపడ్డారు. నటన నేర్పించేటప్పుడు లేని సమస్య ఇప్పుడు ఎందుకు వచ్చిందని ప్రశ్నించారు. తన ప్రతిష్టకు భంగం కలిగించినందుకు మోనాలిసాపై త్వరలోనే పరువు నష్టం దావా వేయనున్నట్లు, నిజానిజాలు తేల్చేందుకు కోర్టును ఆశ్రయిస్తానని ఆయన స్పష్టం చేశారు.

# కొత్త సినిమా కోసం మారుతి కసరత్తు



రాజా సాబ్ సినిమాతో ఆశించిన విజయాన్ని అందుకోలేకపోయిన దర్శకుడు మారుతి సైలెంట్ అయ్యారు. ఈ నేపథ్యంలో కొంతకాలంగా సైలెంట్‌గా ఉన్న మారుతి తాజాగా తన తదుపరి ప్రాజెక్ట్‌పై అప్డేట్ ఇచ్చాడు. తన కొత్త సినిమా స్క్రిప్ట్ ప్రస్తుతం చివరి దశలో ఉందని, ఈ ప్రాజెక్ట్‌కు శ్రీరాముడి ఆశీస్సులు ఉన్నాయని ఆయన పేర్కొన్నాడు.ఇదిలా ఉండగా, మారుతి తదుపరి సినిమాకు 'హ్యాపీ పొంగల్' అనే టైటిల్ పరిశీలనలో ఉన్నట్లు సమాచారం. ఈ చిత్రాన్ని ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా, తనకు సొంతమైన కామెడీ శైలిలో తెరకెక్కించనున్నట్లు టాక్ వినిపిస్తోంది. ఈ సినిమాలో మెగా హీరో వైష్ణవ్ తేజ్ హీరోగా నటించే అవకాశాలు ఉన్నాయని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటివరకు అధికారిక ప్రకటన రానప్పటికీ, ఈ కాంబినేషన్‌పై ఇప్పటికే ఆసక్తి నెలకొంది. 'రాజాసాబ్' ఫలితం తర్వాత మారుతి మరింత జాగ్రత్తగా స్క్రిప్ట్‌పై పని చేస్తున్నట్లు కనిపిస్తోంది. తన తదుపరి సినిమాతో మళ్లీ హిట్ ట్రాక్‌లోకి రావాలని ఈ దర్శకుడు భావిస్తున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే ఈ ప్రాజెక్ట్‌పై పూర్తి వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.

## వెంకటేశ్, కల్యాణ్‌రామ్‌తో
# అనిల్ రావిపూడి కొత్త సినిమా!



వరుస విజయాలతో దూసుకుపోతున్న స్టార్ డైరెక్టర్ అనిల్ రావిపూడి మరో క్రేజీ ప్రాజెక్టును ప్రకటించారు. విక్టరీ వెంకటేశ్, నందమూరి కల్యాణ్ రామ్ హీరోలుగా ఒక భారీ మల్టీస్టారర్ చిత్రాన్ని తెరకెక్కించనున్నట్టు అధికారికంగా వెల్లడించారు. ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్టు చిత్ర యూనిట్ తెలిపింది.ప్రముఖ నిర్మాణ సంస్థ షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 'భగవంత్ కేసరి', 'మన శంకర వర ప్రసాద్ గారు' వంటి విజయవంతమైన చిత్రాల తర్వాత ఈ సంస్థ నిర్మిస్తున్న మరో భారీ చిత్రమిది. సురేశ్ ప్రొడక్షన్స్, అర్చన ఈ సినిమాను సమర్పిస్తుండగా, జీ స్టూడియోస్ సహ నిర్మాతగా వ్యవహరిస్తోంది. వెంకటేశ్, అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో ఇది ఐదో సినిమా కావడం విశేషం. వీరిద్దరి కలయికలో గతంలో వచ్చిన 'F2', 'F3', 'సంక్రాంతికి వస్తున్నాం', 'MSG' వంటి చిత్రాలు బ్లాక్‌బస్టర్లుగా నిలిచాయి. అలాగే, 'పటాస్' వంటి సూపర్ హిట్ తర్వాత కల్యాణ్ రామ్‌తో అనిల్ రావిపూడికి ఇది రెండో సినిమా. దీంతో ఈ కొత్త ప్రాజెక్టుపై అంచనాలు భారీగా పెరిగాయి.ఈ సినిమాను పూర్తిస్థాయి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా, అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునేలా తీర్చిదిద్దుతున్నట్టు చిత్ర వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం ప్రీ-ప్రొడక్షన్ పనులు వేగంగా జరుగుతున్నాయి. త్వరలోనే

# వేములవాడ బస్ సౌకర్యాల పెంపుపై అసెంబ్లీ కమిటీలో ఆది శ్రీనివాస్ విజ్ఞప్తి

**- వేములవాడ -ముంబై బస్ సర్వీసులకు స్పందన - మరిన్ని సేవలను కోరిన విప్ ఆది**



**వేములవాడ (ప్రశ్న న్యూస్ )** తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ కమిటీ హాల్--1లో ఆర్టీసీ సమస్యలపై మూడవ రోజు సమావేశం జరిగింది. ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, ఖమ్మం జిల్లాలకు చెందిన ప్రజా ప్రతినిధులతో నిర్వహించిన ఈ సమావేశానికి మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడకు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల నుండి రవాణా సౌకర్యాలు మెరుగుపరచాల్సిన అవసరం ఉందన్నారు.సిరిసిల్ల,కోరుట్ల, జగిత్యాల,మెట్ పల్లి డిపోల నుంచి వేములవాడకు నడిచే బస్సుల సంఖ్యను పెంచాలని సూచించారు. అలాగే పట్టణ పరిధిలోని బస్ స్టేషన్ల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు.కథలాపూర్ మండలంలోని రాజారాం తండా, కథలాపూర్, కొండాపూర్,గంభీర్పూర్ వరకు నడుస్తున్న బస్సులను మోత్కూరావుపేట, గోవిందారం వరకు విస్తరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. చందుర్తి నుంచి మర్రిమడ్ల వరకు కొత్త బస్సు సర్వీసులు ప్రారంభించాలని కూడా సూచించారు.ఇటీవల మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో వేములవాడ నుంచి ముంబై (బాంబే)కు ప్రారంభమైన బస్సు సర్వీసులు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా మారాయని తెలిపారు. అదేవిధంగా మేడిపల్లి మండల కేంద్రంలోని బస్ స్టేషన్లో ప్రయాణికుల కోసం టాయిలెట్ సౌకర్యాలు కల్పించాలని కోరారు.

# గంజాయి సాగుచేస్తున్న ఉత్తరప్రదేశ్ వ్యక్తి అరెస్టు



**వేములవాడ (ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణ పరిధిలోని అగ్రహారం గ్రామ శివారులో గంజాయి మొక్కలను అక్రమంగా సాగు చేస్తున్న వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన అచ్చే లాల్ అనే వ్యక్తి గంజాయి సాగు చేస్తున్నాడని విశ్వసనీయ సమాచారం అందడంతో వేములవాడ పట్టణ పోలీసులు వెంటనే చర్యలు చేపట్టారు.సమాచారం అందుకున్న వెంటనే ఎస్సై శ్రీనివాస్ సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకొని,పంచుల సమక్షంలో పంచనామా నిర్వహించారు. అక్కడ సాగు చేస్తున్న గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితుడిని అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్కు తరలించారు.తదనంతరం కేసు నమోదు చేసి, ఇంచార్జి సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ నిందితుడిని రిమాండ్కు తరలించారు.ఈ సందర్భంగా డీఎస్పీ ఏ. శ్రీనివాసులు మాట్లాడుతూ, గంజాయి మొక్కలను స్వాధీనం చేసిన ఎస్సై శ్రీనివాస్, పిసి మహిపాల్, పిసి సంతోష్, హోంగార్డ్ ఆనంద్లను అభినందించారు. గంజాయి సాగు, రవాణా, విక్రయం లేదా వినియోగం వంటి నేరాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇటువంటి అక్రమ కార్యకలాపాలపై సమాచారం ఉన్నవారు స్థానిక పోలీసులకు లేదా డయల్ 100 ద్వారా సమాచారం అందజేయవచ్చని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.

# ఏపీ చరిత్రలో స్వర్ణాక్షరాలతో లిఖించబడిన మహోన్నతమైన రోజు: గొట్టిపాటి లక్ష్మి



దర్శి (ప్రశ్న న్యూస్) ఏపీ చరిత్రలో స్వర్ణాక్షరాలతో లిఖించబడిన మహోన్నతమైన రోజు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో అమరావతికి చట్టబద్ధత కల్పించే తీర్మానం చేసిన ఒక కీలకమైన మలుపు. తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని నిలబెట్టే నిర్ణయంగా చరిత్రలో నిలబడే రోజు. తెలుగుజాతి గర్వం నిలబెట్టిన ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు కి తెలుగు ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన దర్శి టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ. రాజధానిగా అమరావతి సాధన తెలుగుజాతి ఆత్మగౌరవం గా చెప్పవచ్చు. త్యాగాల నుండి విజయం వరకు అమరావతి కోసం పోరాటాల ఫలితమే నేటి అసెంబ్లీలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏకగ్రీవ తీర్మానం ఆమోదం. అమరావతి మీద నమ్మకం గెలిచింది అపోహలు కూలిపోయాయి ప్రజల ఆకాంక్షల ఘనుగుణంగా నేడు ఏపీ అసెంబ్లీలో అమరావతి చట్టబద్ధతపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీర్మానాన్ని ప్రవేశపెట్టడం స్వర్ణ అక్షరాలతో లిఖించదగ్గ మహోన్నతమైన ఘట్టంగా చెప్పవచ్చు. ప్రజల ఆశయాల కనుగొనంగా స్థిరమైన రాజధాని నిర్మాణం అవసరమని భావించి ఇచ్చిన మాట ప్రకారం అమరావతి రాజధానిగా ప్రకటించడం అభివృద్ధిని కొనసాగించడం అందుకు చట్టబద్ధత కల్పిస్తూ అవసరమైన బిల్లును ప్రవేశపెట్టడం మహోన్నత ఘట్టంగా మనం చెప్పవచ్చు. అమరావతి రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాదిగా భావించాలి . ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వంటి విజనరీ నేత ఆంధ్ర రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉండడం తెలుగు ప్రజలకు వరంగా భావించవచ్చు. ఆనాడు భాషా ప్రాతిపదిక రాష్ట్రాల ఏర్పాటుకు పొట్టి శ్రీరాములు వంటి త్యాగధనుల నుంచి ప్రారంభమైన ప్రయాణంలో కర్నూలు ఆ తరువాత హైదరాబాదు రాజధానులుగా మారిన చరిత్రను మనం గుర్తు చేసుకోవాలి. అమరావతి స్థిరత్వం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు ముందడుగుకు మరోసారి ప్రశంసనీయం అభినందనీయం అమరావతి రాజధాని తీర్మానాన్ని స్వాగతిద్దాం అభివృద్ధి కూటమి పాలనకు జేజేలు పలుకుదాం అని తెలిపారు.

# జర్నలిస్టుల హక్కులని కాపాడలేని రేవంత్ రెడ్డి ఇక తెలంగాణ ప్రజల హక్కులను ఎం కాపాడుతడు

## - రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఆంధ్రాలో కూటమి సర్కారు అరాచకాలు, తెలంగాణపై ఆంధ్ర పెత్తనాన్ని నిరసిస్తూ "తెలంగాణ సమాఖ్య" ఆధ్వర్యంలో సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ మధ్యనే తెలంగాణ పౌరుడు-జర్నలిస్ట్ కేవీఆర్ పై ఆంధ్ర పోలీసులు థర్డ్ డిగ్రీ ప్రయోగించిన సంగతి తెలిసిందే. తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారిన కేసు ఇది. చట్టాన్ని, న్యాయస్థానాలను గౌరవించి కర్నూల్ 4వ టౌన్ పోలీస్ స్టేషన్ కి వెళ్లిన కేవీఆర్ ని 24 గంటలకు పైగా స్టేషన్ లో నిర్బంధించి తీవ్రంగా హింసించారు. కేవీఆర్ భార్య విజయలక్ష్మి హెబీయస్ కార్పస్ పిటిషన్ వేయడంతో విడిచిపెట్టారు. కేవీఆర్ అరెస్టు-రిలీజ్ విషయంలో అడుగడుగునా పోలీసులు చట్టాన్ని ఉల్లంఘించారు. ఆంధ్రాలో కూటమి ప్రభుత్వం అన్యాయాలపై, అసమర్థ-అరాచక-ప్రజా వ్యతిరేక పాలనపై ప్రశిస్తు వచ్చిన కేవీఆర్ పై పాలకులు పగబట్టారు. ఈ క్రమంలోనే విచారణకు హాజరైన కేవీఆర్ పై కూటమి సర్కారు, ఆంధ్ర పోలీసులు దుర్మార్గంగా వ్యవహరించారు. ఇది ఒక్క కేవీఆర్ పై జరిగిన దాడి కాదు. తెలంగాణ అస్థిత్వంపై జరిగిన దాడిగా తెలంగాణ ఉద్యమకారులు, జర్నలిస్టులు, ప్రజా సంఘాలు తీవ్రంగా ఖండించాయి. ప్రశ్న గొంతు నొక్కడమంటే ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే జర్నలిస్ట్ సమాజం ఏకం కావాల్సిందేనని పిలుపునిచ్చారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి మాట్లాడుతూ "చంద్రబాబు పాలన అంటేనే దుర్మార్గం. గతంలో బెల్లి లలిత, మరోజు వీరన్న, గద్దర్ లాంటి ఏంతో మంది తెలంగాణ బిడ్డలను, ఉద్యమకారులను పొట్టనపెట్టుకున్న నరరూప రాక్షసుడు చంద్రబాబు. జర్నలిస్ట్ కేవీఆర్ పై జరిగిన దాడి కూడా అలాంటిదే. బిడ్డ చంద్రబాబు తెలంగాణ బిడ్డలపై నీ జులుం ఆపకపోతే మరోసారి తెలంగాణ సత్తా చూపిస్తాం. రాష్ట్రం విడిపోయినా తెలంగాణపై చంద్రబాబు పెత్తనం తగ్గలేదని, రేవంత్ ప్రభుత్వం ఇప్పటికైనా సిగ్గు తెచ్చుకోవాలి" అని తీవ్రంగా విరుచుకుపడ్డారు.తెలంగాణ సమాఖ్య కన్వీనర్ కరుణాకర్ దేశాయి మాట్లాడుతూ "ఆంధ్ర-తెలంగాణ విడిపోయినా చంద్రబాబు పెత్తనం తగ్గలేదని ఇప్పటికి తెలంగాణా భూముల్ని తన సామజిక వర్గాన్ని దోచిపెట్టేలా వ్యవరిస్తున్నాడని విమర్శించారు. బాబు పాలనపై గొంతెత్తితే కేవీఆర్ లాంటి జర్నలిస్టుని ఎలా గొంతు నొక్కే ప్రయత్నం చేసారో గమనించాలని తెలంగాణ సమాజం ఇప్పటికైనా మేల్కోకపోతే మరింత నష్టపోతామ" అని హెచ్చరించారు. సినీ నిర్మాత డైరెక్టర్ సైయద్ రఫీ మాట్లాడుతూ "జర్నలిస్ట్ కేవీఆర్ పై జరిగిన దాడి తెలంగాణ అస్తిత్వంపై జరిగిన దాడిగా పరిగణిస్తున్నాం. కేవీఆర్ పై పెట్టిన కేసును 24 గంటలలోగా మూసేసి క్షమాపణ చెప్పకపోతే తెలంగాణ సత్తా ఏంటో చూపిస్తాం" అని హెచ్చరించారు. క్రాంతిదళ్ పార్టీ ఫౌండర్ పృథ్వి రాజ్ మాట్లాడుతూ "జర్నలిస్ట్ కేవీఆర్ పై జరిగిన దాడి తెలంగాణ ఆత్మగౌరవంపై జరిగిన దాడి. ఇది చిన్న అంశం కాదు. చాల సున్నితమైన అంశం. జర్నలిస్ట్ అంటేనే ప్రశ్న. వాళ్ళ గొంతు నొక్కుతమంటే సూస్తూ ఊరుకునేది లేదు. జర్నలిస్టుల హక్కులని కాపాడలేని రేవంత్ రెడ్డి ఇక తెలంగాణ ప్రజల హక్కులను ఎం కాపాడుతడు. బిడ్డా చంద్రబాబు తెలంగాణ ఒక్కసారి గర్జిస్తేనే రాష్ట్రము దాటెల్లిపోయినవ్. మల్ల మాజోలికొస్తే ఈసారి చీరి చింతకు కడతం" అని హెచ్చరించారు.ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో తెలంగాణ ఉద్యమ కారుడు హైకోర్టు అడ్వకేట్ మల్లారెడ్డి, తెలంగాణ సోషల్ మీడియా ఫోరం ఉపాధ్యక్షుడు ప్రో. పిట్టల రవిబాబు, మన తొలివెలుగు రఘు, కాళోజి టీవీ ఓనర్ దాసరి శ్రీనివాస్, , జర్నలిస్ట్ శంకర్ తో పాటు డిజిటల్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు.

# అమరావతి కేవలం రాజధాని కాదు ఆంధ్రుల ఆత్మగౌరవం, రైతుల త్యాగం, యువత భవిష్యత్తు: గళ్ళా మాధవి

**- రాజధాని ఒక్కటే కావాలి అది అమరావతే కావాలి రైతుల త్యాగాలకు, యువత భవిష్యత్తుకు అంకితం**



**అమరావతి (ప్రశ్న న్యూస్)** అమరావతి కేవలం రాజధాని కాదు ఆంధ్రుల ఆత్మగౌరవం, రైతుల త్యాగం, యువత భవిష్యత్తు" అని, ఆంధ్రప్రదేశ్ కు "రాజధాని ఒక్కటే కావాలి అది అమరావతే కావాలని, రైతుల త్యాగాలకు, యువత భవిష్యత్తుకు అంకితం అని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. శనివారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి శాశ్వత రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించే తీర్మానంపై ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో జరిగిన చర్చలో పాల్గొని ప్రసంగం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ, అమరావతి అంశంపై సభలో మాట్లాడే అవకాశం రావడం తన అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొంటూ, రాజధాని అనేది ఒక రాష్ట్రానికి మకుటం లాంటిదని, శరీరానికి మెదడు ఎంత ముఖ్యమో, ఒక భౌగోళిక ప్రాంతానికి రాజధాని కూడా అంతే ముఖ్యమని, అక్కడి నుంచే ప్రణాళికలు, నిర్ణయాలు, అభివృద్ధి దిశ నిర్ణయించబడతాయని ఎమ్మెల్యే గళ్ళా మాధవి స్పష్టం చేశారు.ఆంధ్ర రాష్ట్ర రాజధాని ముమ్మాటికీ ఒకటే కావాలి.అది అమరావతే కావాలి" అని స్పష్టంగా ప్రకటించిన ఎమ్మెల్యే, ఈ అమరావతిని రాజధాని రైతులకు, ఉద్యమకారులకు, భావితరాల యువతకు, ఆడపడుచుల ఆత్మగౌరవానికి అంకితం చేస్తున్నానని, అమరావతి ఉద్యమ సమయంలో మద్దతుగా తన గాజులను అందించిన భువనమ్మ దాతృత్వాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు.చివరిగా, అమరావతిని ప్రపంచ స్థాయి రాజధానిగా తీర్చిదిద్దే దిశగా దూరదృష్టితో ముందుకు తీసుకెళ్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి రాష్ట్ర ప్రజల తరపున శతకోటి కృతజ్ఞతలు తెలిపారు. ఆయన ఆలోచనలకు బలంగా నిలుస్తున్న పవన్ కళ్యాణ్ కి, రాష్ట్ర అభివృద్ధికి మద్దతు అందిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి కూడా సభా పూర్వకంగా ధన్యవాదాలు తెలిపారు.

# క్షేత్రాన్ని సందర్శించిన దేవదాయశాఖ ఎక్స్

**- అఫిషియో కార్యదర్శి**



**శ్రీశైలం (ప్రశ్న న్యూస్)** దేవదాయశాఖ ఎక్స్ అఫిషియో కార్యదర్శి డా. యం. హరిజవహర్లాల్ ఈ రోజు ఆకస్మికంగా క్షేత్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా భక్తుల దర్శన ఏర్పాట్ల గురించి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కార్యదర్శి మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా వేసవిలో తగు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా భక్తులు అధికసంఖ్యలో దర్శనం కోసం వేచివుండకుండా త్వరగా దర్శనమయ్యేవిధంగా అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. భక్తులకు దర్శనాలు కల్పించే విషయమై ప్రణాళికబద్ధంగా వ్యవహరించాలన్నారు. ఈ విషయంలో సంబంధిత విభాగాల అధికారులందరు కూడా పరస్పర సమన్వయంతో విధులు నిర్వర్తించాలన్నారు. అవసరమైనచోట్ల చలువపందిర్లను వేయాలన్నారు. క్యూకాంప్లెక్సులోనూ, క్యూలైన్లలో నిరంతరం మంచినీటిని అందిస్తుండాలన్నారు. ఇందుకోసమై స్వచ్ఛందసేవలను అందిస్తున్న శివసేవకుల సేవలను విస్తృతంగా వినియోగించుకోవాలన్నారు. క్యూలైన్లలోని నిర్దిష్ట ప్రదేశాలలో ఏర్పాటు చేయబడిన వాటరు పాయింట్లకు ఎటువంటి అంతరాయం లేకుండా నిరంతరం నీటిసరఫరా ఉండాలన్నారు. క్యూకాంప్లెక్సులో ఏర్పాటు చేయబడిన ఫ్యాన్లు, ఎయిరుకూలర్లు, వాటరు కూలర్లు సక్రమంగా పనిచేసే విధంగా ఎలక్ట్రికల్ విభాగం సిబ్బంది నిరంతరం పర్యవేక్షిస్తుండాలన్నారు. ఎప్పుడైన మరమ్మతులు తలెత్తినప్పుడు ఎటువంటి ఆలస్యం లేకుండా మరమ్మతులు పూర్తి చేయాలన్నారు. అదేవిధముగా క్యూకాంప్లెక్స్లోని అన్ని శౌచాలయాలలో శుభ్రత నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ కనపరచాలన్నారు. అన్ని శౌచాలయాలలో కూడా నిరంతరం నీటి సరఫరా ఉండే విధముగా చర్యలు చేపట్టలన్నారు. క్షేత్రంలో పారిశుద్ధ్యం నిర్వహణను కూడా పకడ్బందీగా అమలు చేయాలన్నారు. ఎప్పటికప్పుడు చెత్తా చెదారాలను తొలగించేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా వారు శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకున్నారు. దర్శనానంతరం కార్యదర్శి వారికి స్వామివార్ల ప్రసాదాలు, శేషవస్త్రం, శ్రీస్వామిఅమ్మవార్ల చిత్రపటం అందజేయబడ్డాయి.

# శ్రీ నెమలిగండ్ల రంగనాయక స్వామి బ్రహ్మోత్సవ పోస్టర్ను ఆవిష్కరించిన మంత్రులు: ఆనం నారాయణరెడ్డి, గొట్టిపాటి రవికుమార్



**తాడేపల్లి (ప్రశ్న న్యూస్)** గిద్దలూరు నియోజకవర్గం, రాచర్ల మండలం, పుల్లల చెరువు గ్రామంలో నల్లమల్ల అటవీ ప్రాంతంలో వెలిసిన శ్రీ నెమలిగండ్ల రంగనాయక స్వామి వారి ఆలయంలో నిర్వహించబడనున్న బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ చరిత్ర విశిష్టతను ప్రతిబింబించే డాక్యుమెంటరీని పోస్టర్ ను మంత్రి గొట్టిపాటి రవికుమార్ తో కలిసి రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి నేడు తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో ఘనంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ: నల్లమల్ల అటవీ ప్రాంతంలో వెలిసిన శ్రీ నెమలిగండ్ల రంగనాయక స్వామి వారి ఆలయం ఆధ్యాత్మికంగా అత్యంత విశిష్ట స్థానం కలిగి ఉందని పేర్కొన్నారు. స్వయంభుగా వెలసిన ఈ స్వామివారు భక్తులకు విశేషమైన అనుగ్రహాన్ని ప్రసాదిస్తారని, ముఖ్యంగా ఈ ఆలయం ప్రతి శనివారం మాత్రమే భక్తులకు దర్శనమిచ్చే ప్రత్యేకత కలిగిన క్షేత్రమని తెలిపారు.ఈ కార్యక్రమంలో గిద్దలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి , మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి, ఆలయ కార్యనిర్వహణాధికారి మల్లవరపు నాగయ్య , ఒంగోలు జిల్లా దేవాదాయ శాఖ అధికారి పానకాల రావు, ఇతర అధికారులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యాలయాల్లో ప్లాస్టిక్ రహిత విప్లవం.: కలెక్టర్ డీకే బాలాజీ

- ప్రభుత్వ కార్యాలయాల్లో ప్లాస్టిక్ వాటర్ బాటిళ్ల వినియోగానికి స్వస్తి.
- మహిళా పారిశ్రామికవేత్తను ప్రోత్సహిస్తూ 'అమృత కృష్ణ' బ్రాండ్ గాజు సీసాల పరిచయం.
- కార్యాలయాలను 'జీరో వేస్ట్' ఇన్స్టిట్యూషన్స్గా మార్చాలని కలెక్టర్ పిలుపు.



**మచిలీపట్నం (ప్రశ్న న్యూస్)** జిల్లాలో పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా ప్రభుత్వ కార్యాలయాలను ప్లాస్టిక్ రహితంగా మార్చేందుకు జిల్లా యంత్రాంగం నడుం బిగించి చర్యలు చేపట్టిందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజి తెలిపారు.స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమములో భాగంగా వ్యర్థ రహిత సంస్థలు (జీరో వేస్ట్ ఇన్స్టిట్యూషన్స్) ఇతివృత్తంతో జిల్లా యంత్రాంగం శనివారం ఉదయం కలెక్టరేట్ సమీపంలోని రహదారులు భవనాల శాఖ (ఆర్ అండ్ బి) కార్యనిర్వాహక ఇంజనీర్ కార్యాలయ ప్రాంగణంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం చేపట్టారు. జిల్లా కలెక్టర్ తో పాటు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొని పరిసరాలను శుభ్రం చేశారు. కలెక్టర్ ఆర్ అండ్ బి కార్యాలయానికి ఎదురుగా ఉన్న ప్రధాన రహదారి మొదలుకొని చిలకలపూడి పోలీస్ స్టేషన్ జంక్షన్ మీదుగా పరాసుపేట సెంటర్ వరకు రహదారి వెంబడి ఉన్న చెత్తాచెదారాన్ని తొలగించి శుభ్రం చేశారు. మార్గమధ్యలో గృహ, షాపుల యజమానులతో ముఖాముఖి మాట్లాడి తడి పొడి చెత్తగా వేరుచేసి మున్సిపల్ సిబ్బందికి అందించాలని సూచించారు. తిరిగి ఆయన ఆర్ అండ్ బి కార్యాలయ ప్రాంగణానికి చేరుకుని ఉద్యోగుల చేత స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమ ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణానికి తీవ్ర హాని కలిగిస్తున్న ప్లాస్టిక్ బాటిళ్ల వినియోగాన్ని పూర్తిగా అరికట్టాలని అధికారులకు, సిబ్బందికి పిలుపునిచ్చారు. కేవలం ప్లాస్టిక్ను నిషేధించడమే కాకుండా, దానికి ప్రత్యామ్నాయంగా ఒక శాశ్వత పరిష్కారాన్ని కార్యరూపంలోకి తెచ్చామని తెలిపారు.

# బల్బుకు బడ్జెట్ లేని సర్కిల్

**- ఆదిభట్ల కార్యాలయంలో చీకటి పాలన - మూత్రశాలలో బల్బులు, స్విచ్లు ఏర్పాటు చేయలేని దుస్థితి**

**- కార్యాలయ మెయింటెనెన్స్ లోనే ఇంత అధ్వాన్నం ఇక ప్రజల పరిస్థితి ఏమిటో.?**

**- సిబ్బంది, అధికారులు అసలు ఫోనే ఎత్తరు అంతా వాళ్ళ ఇష్టమే**







**(ఆర్ కె - ప్రశ్న న్యూస్ బ్యూరో)**

ఆదిభట్ల సర్కిల్ కార్యాలయం పరిస్థితి చూస్తే ప్రభుత్వ వ్యవస్థ ఎలా నడుస్తుందో అన్న సందేహం కలుగుతోంది. ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాల్సిన కార్యాలయం నిర్వహణలో పూర్తిగా విఫలమైందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సర్కిల్ కార్యాలయంలో కనీస సౌకర్యాలైన విద్యుత్ బల్బులు కూడా లేకపోవడం ఈ కార్యాలయ నిర్వహణ నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారింది. కార్యాలయంలోని మూత్రశాలల్లో విద్యుత్ బల్బులు, స్విచ్ లు లేకపోవడంతో ఉద్యోగులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చీకట్లోనే వెళ్లాల్సిన పరిస్థితి నెలకొనడంతో అసౌకర్యం మాత్రమే కాకుండా భద్రతాపరమైన సమస్యలు కూడా తలెత్తుతున్నాయి. ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ కార్యాలయాల అభివృద్ధి కోసం నిధులు కేటాయిస్తున్నా, వాటి వినియోగం, దుర్వినియోగం పై మాత్రం ఎలాంటి పర్యవేక్షణ లేకపోవడం స్పష్టంగా కనిపిస్తోంది. సర్కిల్ కార్యాలయ నిర్వహణ బాధ్యతలు ఇంజనీరింగ్ అధికారులు నిర్వహిస్తారు. ఈఈ శ్రీనివాస్ పనితీరుపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కార్యాలయాన్ని సక్రమంగా నిర్వహించలేని పరిస్థితిలో ఉన్న అధికారుల నుంచి ప్రజలు ఎలాంటి సేవలు ఆశించాలి అనే ప్రశ్న స్థానికుల్లో చర్చనీయాంశంగా మారింది. కార్యాలయంలో సమస్యలు గుట్టలు గుట్టలుగా పేరుకుపోయిన వాటి పరిష్కారంపై అధికారులు నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

## సందర్శన సమయాలలో అధికారులు అందుబాటు ఉండరా.?

ప్రజలకు పాలన సౌలభ్యం కోసం అధికారులు సందర్శన సమయం 3 గంటల నుండి 5 గంటల వరకు ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో అన్ని హోదాల అధికారులు అందుబాటులో ఉండాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిన వాటిని చాలామంది అధికారులు పాటించడం లేదు. అధికారులు అందరూ ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన అధికారులు, విసిటింగ్ అవర్స్‌లో కూడా కార్యాలయంలో కనిపించకపోవడం పరిస్థితిని మరింత దిగజారుస్తోంది. ప్రజలు తమ సమస్యలు చెప్పుకోవడానికి వచ్చినా అధికారులను కలవలేని పరిస్థితి నెలకొనడంతో వారు నిరాశతో వెనుదిరగాల్సి వస్తోంది. ఇది రేవంత్ ప్రభుత్వంపై ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీసే అంశంగా మారింది.

## ఫోన్ ఎత్తడు సమాధానం చెప్పాడు, అంతా ఆయన ఇష్టమే..

ఆదిభట్ల సర్కిల్ పరిధిలో టౌన్ ప్లానింగ్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న సెక్షన్ ఆఫీసర్ దినేష్ వ్యవహారం కూడా అనేక విమర్శలకు తావిస్తోంది. ప్రజలు రిపోర్టర్లు ఎన్నిసార్లు ఫోన్ ద్వారా సంప్రదించడానికి ప్రయత్నించినా అసలు స్పందన లేకపోవడం, కాల్స్ ఎత్తకపోవడం సాధారణంగా మారిందని స్థానికులు వాపోతున్నారు. ప్రజల సమస్యలను తెలుసుకోవడంలో కనీస ఆసక్తి కూడా చూపడం లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రిపోర్టర్లు వివరణ కోసం లేదా సమాచారం కోసం ఫోన్ చేసిన తెల్వది ఫోటోలు పెట్టండి చూస్తా అని చెప్పి తప్పించుకోవడం తప్పి తన పరిధిలో ఉన్న వాటిపై కనీస అవగాహన లేకుండా ఎలా విధులు నిర్వహిస్తున్నారో ఉన్నత అధికారులకే తెలియాలి. తన పరిధిలో భారీగా అక్రమ నిర్మాణాలు, అక్రమ షెడ్ల నిర్మాణాలు జరుగుతున్నాయని అందుకోసమే వాటిపై రిపోర్టర్లు వివరణ అడుగుతే ఎక్కడ సమాధానం చెప్పాలో అని తప్పించుకోవడానికి చూస్తున్నారని ఈ అక్రమ నిర్మాణాల్లో భారీగా మామూళ్లు దండుకొని ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టారన్న ఆరోపణలు అధికారి దినేష్ పై ఉన్నాయి. స్థానికులు అయితే ఏసీబీ అధికారులు చే విచారణ చేయించాలని కోరుతున్నారు.

## కమిషనర్ కంటే ఎక్కువనే అనుకుంటారేమో ఫోనే ఎత్తడు..

అవుట్సోర్సింగ్ ఉద్యోగి అయిన చైన్ మెన్ శ్రీధర్ రెడ్డి వ్యవహారం మాత్రం విచిత్రంగా ఉంది. సాక్షాత్ కమిషనర్ కంటే పెద్ద అధికారి అనుకుంటాడో ఏమో.? అసలు ఫోనే ఎత్తరు. ఎవరు చేస్తే నాకేంటి అన్నట్లు వ్యవహరిస్తారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయంలో ఉద్యోగిని అన్న సంగతి మర్చిపోయారేమో.? మరి ఆదిభట్ల సర్కిల్ పరిధిలో అధికారుల పాలన అలా ఉంది. చైన్ మెన్ శ్రీధర్ రెడ్డి పరిస్థితి మరింత దారుణంగా ఉందని స్థానికుల నుండి చాలా ఆరోపణలు ఉన్నాయి. అవుట్ సోర్సింగ్ ఉద్యోగిగా ఉన్నప్పటికీ, ఆయన వ్యవహారం మాత్రం ఉన్నతాధికారుల కంటే ఎక్కువగా నిర్లక్ష్యంగా ఉందని స్థానికులు చెబుతున్నారు. ఫోన్ ఎత్తకపోవడం, అందుబాటులో లేకపోవడం వల్ల ప్రజలకు మరింత ఇబ్బందులు కలుగుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆదిభట్ల సర్కిల్ పరిధిలో ఈ పరిస్థితులపై డిప్యూటీ కమిషనర్ కఠినంగా వ్యవహరించాలని సిబ్బంది, అధికారుల తీరుపై స్థానిక ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

## మా సమస్యలు ఎలా తీరుస్తారు.?

ఆదిభట్ల సర్కిల్ కార్యాలయంలో బల్బులు కూడా లేకపోతే, మా సమస్యలను ఎలా పరిష్కరిస్తారు.? అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అధికారుల, సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా సాధారణ ప్రజలు పడుతున్న ఇబ్బందులు రోజురోజుకు పెరుగుతున్నాయని ప్రజలు పేర్కొంటున్నారు. ప్రభుత్వం ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనే ఉద్దేశంతో ఎన్నో పథకాలు ప్రవేశపెడుతున్నా స్థానిక స్థాయిలో అమలు మాత్రం పూర్తిగా విఫలమవుతోంది. కింది స్థాయి అధికారుల, సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా ప్రభుత్వ సేవలు ప్రజలకు చేరడం లేదు. దీంతో ప్రభుత్వంపై ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోంది.

ఇలాంటి పరిస్థితులు కొనసాగితే ప్రజలు జిహెచ్ఎంసి అధికారులపై నమ్మకం కోల్పోయే ప్రమాదం ఉందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.

ఆదిభట్ల సర్కిల్ కార్యాలయ నిర్వహణలో లోపాలను వెంటనే సరిదిద్దకపోతే పరిస్థితి మరింత విషమించే అవకాశం ఉందని కనీస సౌకర్యాల కల్పన నుండి ప్రారంభించి, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా అధికారులు తమ పనితీరును మెరుగుపరచాల్సిన అవసరం చాలా ఉంది. మొత్తానికి, ఆదిభట్ల సర్కిల్ కార్యాలయం ప్రస్తుతం బాధ్యతారాహిత్యానికి, నిర్లక్ష్యానికి ప్రతీకగా మారింది. బల్బులు కూడా లేని కార్యాలయం ప్రజలకు ఎలా వెలుగు చూపుతుందనే ప్రశ్నకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఉన్నత అధికారులదే. ఇప్పటికైన ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకుంటారో లేక ఇదే నిర్లక్ష్యం కొనసాగుతుందా అన్నది వేచి చూడాల్సిందే.

## బ్యాడ్మింటన్ టోర్నమెంటుకు విశేష ఆదరణ




శేరిలింగంపల్లి ( ప్రశ్న న్యూస్ ) నల్లగండ్లలోని హైవ్ స్పోర్ట్స్ ఎరీనా లో జరిగిన ఎస్ బి ఎల్ సీజన్-2 బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌కు క్రీడాభిమానుల నుంచి విశేష స్పందన లభించింది. ఈ టోర్నమెంట్ ఉభయ తెలుగు రాష్ట్రాల క్రీడాకారులను ఒకే వేదికపైకి తీసుకురావడంతో క్రీడా వాతావరణం ఉత్సాహభరితంగా మారింది. భారీగా పాల్గొన్న క్రీడాకారులు ఈ టోర్నమెంట్‌లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి 200 మందికి పైగా బ్యాడ్మింటన్ క్రీడాకారులు పాల్గొన్నారు. వివిధ వయసు వర్గాలు, విభాగాల్లో పోటీలు నిర్వహించగా, ప్రతి మ్యాచ్ ప్రేక్షకులను అలరించింది. యువ క్రీడాకారులు తమ ప్రతిభను ప్రదర్శించడంతో పాటు అనుభవజ్ఞులైన ఆటగాళ్లు కూడా కఠిన పోటీని అందించారు. ప్రముఖుల చేతుల మీదుగా ప్రారంభంఈ క్రీడా వేడుకను ప్రముఖ వ్యాపారవేత్త, విజేత సూపర్ మార్కెట్ల అధినేత జగన్మోహన్ రావు, ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ కోగంటి సుధీర్, వి ఆర్ కె డైట్ ఫౌండర్ వీరమాచినేని రామకృష్ణ , నల్లగండ్ల డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మంత్రిప్రగడ సత్యనారాయణ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు క్రీడాకారులను ఉత్సాహపరిచుతూ, క్రీడలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని, యువత ఎక్కువగా క్రీడల వైపు ఆకర్షితులవ్వాలని సూచించారు. క్రీడల ప్రాముఖ్యతపై సందేశం ప్రముఖులు మాట్లాడుతూ, నేటి యుగంలో ఆరోగ్యకర జీవనశైలికి క్రీడలు ఎంతో అవసరమని చెప్పారు. ముఖ్యంగా బ్యాడ్మింటన్ వంటి క్రీడలు శారీరక దృఢత్వం మాత్రమే కాకుండా మానసిక స్థైర్యాన్ని కూడా పెంపొందిస్తాయని వివరించారు. ఉత్సాహభరిత వాతావరణం టోర్నమెంట్ మొత్తం ఉత్సాహభరితంగా సాగింది. ప్రతి మ్యాచ్‌లో క్రీడాకారులు తమ ప్రతిభను ప్రదర్శించగా, ప్రేక్షకులు చప్పట్లతో ప్రోత్సహించారు. నిర్వహణ బృందం సమర్థవంతంగా పోటీలను నిర్వహించడంతో కార్యక్రమం విజయవంతమైంది.

## హర్మూజ్ జలసంధి దాటిన రెండు భారత ఎల్పీజీ నౌకలు




**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** భారతీయ జెండాలు కలిగిన రెండు ఎల్పీజీ కంటైనర్లు బీడబ్ల్యూ ఈఎల్ఎం, బీడబ్ల్యూ టీవైఆర్‌లు హర్మూజ్ జలసంధిని దాటాయి. శుక్రవారం నాడు దుబాయ్ రస్‌అల్‌ఖైమాకు ఉత్తరాన లంగర్ వేసిన ఐదు నౌకలలో ఇవి కూడా ఉన్నాయి. ఈఎల్ఎం నౌక హెచ్‌పీసీఎల్‌ది కాగా, టీవైఆర్ నౌక బీపీసీఎల్‌కు చెందినది. భారత్ సహా మిత్రులైన ఐదు దేశాల నౌకల కోసం హర్మూజ్ జలసంధిని తెరుస్తున్నట్లు ఇరాన్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఎల్పీజీని తీసుకువస్తున్న రెండు నౌకలు సురక్షితంగా హర్మూజ్‌ను దాటినట్లు కేంద్ర ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఈ రెండు నౌకల్లో 90,000 మెట్రిక్ టన్నులకు పైగా ఎల్పీజీ గ్యాస్ వస్తోంది. ఈ రెండు నౌకలు హర్మూజ్‌ను దాటి అంతర్జాతీయ జలాల్లోకి ప్రవేశించినట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. మరికొన్ని భారతీయ ట్యాంకర్లు యునైటెడ్ అరబిక్ ఎమిరేట్స్ సమీపంలోని జలాల్లో ఇరాన్ అనుమతి కోసం వేచి చూస్తున్నాయి. కాగా, 47,000 మెట్రిక్ టన్నుల ఎల్పీజీ గ్యాస్‌తో కూడిన జగ్ వసంత్ ట్యాంకర్ నౌక గుజరాత్‌లోని వదినార్ పోర్టుకు చేరుకుంది.

# మార్కెట్ యార్డా, డంపింగ్ యార్డా.? ఎంపీ ఈటల రాజేందర్

- మార్కెటింగ్ అధికారులను చెడుగుడు ఆడుకున్న:ఈటెల
- సంపాదన మీకు,సమస్యలు మాకు,ఇదేమీ ధర్మం,ఛీ ఛీ సిగ్గు పడాల్సిన సర్కార్
- కమీషన్ కక్కుతికి కార్మికులను కాలా రాస్తున్న కాంగ్రెస్ పార్టీ
- బోయిన్ పల్లి మార్కెట్ లో మౌళిక సమస్యల పై ధ్వజమెత్తిన ఈటెల
- “15”కోట్లు ఆదాయం,కోటి ఖర్చు చేయలేని స్థితిలో మార్కెటింగ్ డిపార్ట్మెంట్
- సగటున బోయిన్ పల్లి మార్కెట్ కి “25”వేల మంది రాకపోకలు సాగిస్తున్నారు
- రహదారులు,మంచి నీటి సరఫరా,మరుగు దొడ్లు, విద్యుత్ దీపాలు, యార్డ్ లో అన్ని సమస్యలే
- “3”రోజుల్లో సమస్యలకు చెక్ పెట్టకపోతే,”4”రోజు ధర్న పునః ప్రారంభం





కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్రంలో వివిధ శాఖల్లో సమస్యలు మకాం వేశాయి.కారణం ఏమిటంటే గత పాలకుల పుణ్యమే! ఎందుకంటే ప్రతి శాఖకు స్వయంగా నిధులు సమకూర్చుకుంటుంది.ఈ విధంగా ఆ శాఖలో సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకునేవాళ్లు అధికారులు.కానీ గతంలో అన్ని డిపార్ట్మెంట్ లో ఉన్న ఖాజానాను “ఫైనాన్స్ డిపార్ట్మెంట్”కి మర్లించారు.ఇక్కడే అసలు సమస్య మొదలైంది.ఉదాహరణకుగతంలో సికింద్రాబాద్ కంటోన్మెంట్ కి చెందిన “టిపిటి”(ట్రాన్స్ఫర్ ప్రాపర్టీ ట్యాక్స్)ఛార్జీలు బోర్డు ఖాతాలో జమ అయ్యేవి. ప్రస్తుతం ఫైనాన్స్ డిపార్ట్మెంట్ లో పెండింగ్లో కోట్ల రూపాయలు పెండింగ్లో ఉన్నాయి.ఈ నేపథ్యంలో బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జన్యుల రామకృష్ణ కోర్టు ద్వారా టిపిటి ఛార్జీలు వసూలు చేశారు.ఈ నేపథ్యంలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్ లో కూడా ఇదే తంతు జరుగుతుంది.గత ఏడాది గుత్తేదారులు, ప్రస్తుతం కాంట్రాక్ట్ సొంతం చేసుకున్న గుత్తేదారులు కూడా పెండింగ్లో ఉన్న చెక్కులు.దీంతో బోయిన్ పల్లి మార్కెట్ లో చెత్తను తొలగించాలంటే కత్తి మీద సాము లా తయారైంది పరిస్థితి.సరెలే అంటూ కాంట్రాక్టర్ అప్పులు చేసి కార్మికులకు గౌరవ వేతనం చెల్లిస్తున్నప్పటికి అప్పుల బారిన పడుతూ,చెక్కు చూడగా ఆరు నెలల గడిపేస్తుందని ఆవేదన చెందుతున్నారు.మరో విషయం ఏమిటంటే ఫైనాన్స్ డిపార్ట్మెంట్ లో సుపరచితులతో ఫైల్ లాబింగ్ చేస్తే కనీసం పది శాతం సుంకం విధిస్తుంటే షాక్ గురయ్యారు.ఇలా గత కొన్ని రోజులుగా బోయిన్ పల్లి మార్కెట్ లో చెత్త కుప్పలు తెప్పలుగా పేరుకుపోవడంతో మార్కెట్ యార్డ్ “డంపింగ్ యార్డ్”గా మారిపోయింది. కొన్ని నెలలుగా బోయిన్ పల్లి మార్కెట్ లో హమాలీలు, ఖరీదు దారులు,గుమాస్తాలు, కమీషన్ ఏజెంట్లు సైతం రోగాల పాలు అవుతున్నారు.గత వారం క్రితం హమాలీలురాత్రి సమయంలో డ్యూటీలు చెయ్యమని తెల్చి చెప్పేశారు.అవసరమైతే మార్కెట్ బంద్ పాటించాలని కమీషన్ ఏజెంట్లను విజ్ఞప్తి చేయడంతో చేసేది ఏమీ లేక మార్కెట్ సెక్రటరీ, ఛైర్మన్ ని కలిసి చెత్త పై చర్చించారు.అలాగే మార్కెట్ కమిటీ ఛైర్మన్ రాగిరి ఆనంద్ బాబు, సెక్రటరీ ఈ. వెంకటేశం తదితరులు కలిసి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను కలిసి మార్కెట్ యార్డ్ లో నెలకొన్న చెత్త విషయం చర్చించిన లాభం లేకుండా పోయింది. మార్కెటింగ్ డిపార్ట్మెంట్ అధికారులు సైతం సిగ్గు పడాల్సిన విషయం అంటూ సైడ్ అయిపోతున్నారు.

## మల్కాజిగిరి ఎంపీ ఈటల రాకతో హీట్ అయిన మార్కెట్

డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూరగాయలమార్కెట్ యార్డ్ ను డంపింగ్ యార్డ్ చేశారని అధికారుల పై ధ్వజమెత్తారు మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్. బోయిన్ పల్లి మార్కెట్ పూర్తి విస్తీర్ణం 23 ఎకరాల 13 గుంటల భూమి. మార్కెట్ అంత పరిశీలించి, నాలుగు దిక్కులు ఆరు డంపింగ్ యార్డులు ఉన్నాయా ,ఇంతఘోరమా అంటూ సీరియస్ అయ్యారు.హమాలీలు చేస్తున్న ధర్నాకు నేను తోడైతాను అంటూ శిబిరంలో కూర్చుంటూ క్లీన్ చేసేవరకు ఇక్కడే ఉంటాను అని తేల్చిచెప్పారు.మోండా నుంచి విడిపోయి సుమారు ఇరవై ఐదు సంవత్సరాలు. ఇక్కడికి సగటున రోజుకు ఇరవై ఐదు వేల మంది రాకపోకలు సాగిస్తున్నారు.ఏడాదికి 14 నుండి15 కోట్ల రూపాయలు ఆదాయం వచ్చే మార్కెట్ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్.గత తొమ్మిది నెలలుగా చెత్తను తీసుకువెళ్లే కాంట్రాక్టర్లు, మరుగు దొడ్లు శుభ్రం చేసే గుత్తేదారులకు డబ్బులు రాకపోవడం,వందల లారీల చెత్త పేరుకుపోయింది .కూళ్లిపోయిన కూరగాయల నుంచి వచ్చే దుర్గంధపూరితమైన వాసన, చెత్త నీళ్లు ఖరీదు దారులు కాళ్ళ కిందకు వచ్చి జారీ పడిపోతున్నారు.ఈ దుర్గంధపూరితమైన వాసన వల్ల మార్కెట్ చూట్టు నివసిస్తున్న ప్రజలు, మార్కెట్లో విధులు నిర్వహిస్తున్న హమాలీలు, ఖరీదు దారులు, కమీషన్ ఏజెంట్లు రోగాల బారిన పడుతున్నారని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు.మార్కెట్లో గతకొంత కాలంగా వ్యాపారం అంతంత మాత్రమే ఉందని,అటూ రైతు,ఇటు కమీషన్ ఏజెంట్లు సైతం నష్టపోతున్నారు.ఇదే విషయం వ్యవసాయ శాఖ మంత్రికి చెప్పినా,కమిషనర్ కి చెప్పినా ఫలితం మార్కెట్ యార్డ్ కాస్త డంపింగ్ యార్డ్ గా మారిందని ఈటెల తెలిపారు.ఆరునాళ్లు కష్టపడి పండించే వేదికలు ఇలా ఉంటాయా అంటూ మార్కెట్ అధికారులను ప్రశ్నించారు.ఇక మరుగు దొడ్ల విషయంలో సిగ్గు పడాల్సిన సర్కార్.మహిళ మూత్రవిసర్జన కోసం వెళ్లాలంటే మరో మహిళ తోడు తప్పని సరి.ఇదా మరుగు దొడ్ల పరిస్థితి.బహిర్భుమికివెళ్లాలంటే కనీసం నీళ్లు లేవు, తలుపులు లేవు అని మహిళ ఖరీదు దారులు చెబుతున్నారు అంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చని ఆయన అన్నారు.గతంలో నేను చూసినప్పుడు నిండు కుండలా ఉండేది ఇప్పుడు కడుపు చెరువు అయ్యింది. ఈ మార్కెట్ యార్డ్ రోగాల నిలయంగా మారింది.చూపుకేనీళ్ల ట్యాంక్, దానిలో చెత్త చెదారం, క్రిమి కీటకాలు, కనీసం వారానికి ఒకసారి కూడా శుభ్రం చేయని మంచి నీటి కేంద్రం.రెండున్నర దశాబ్దాలకే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా పనికి రాకుండా పోయింది.పైపులు పగిలి రోడ్డు పైనే మురుగు నీరు ప్రవహిస్తోంది.మార్కెట్‌కి వచ్చి పోయే వారు ముక్కు పుటాలు పగిలేంత దుర్వాస వెదజల్లుతుంది.నన్ను ఆహ్వానించిన విషయం తెలుసుకున్న మార్కెట్ అధికారులు బ్లీచింగ్ పౌడర్ చల్లుతున్నారు తప్ప శాశ్వత పరిష్కారం దిశగా ఆలోచించడం లేదు.అయితేఈటెల ధర్న శిబిరంలో మాట్లాడుతూ నేనిక్కడికి గంట రెండు గంటలు ధర్నా చేయడానికి రాలేదు.ఇక్కడ ఉన్న చెత్తంతా కూడా తీసేయాలి. అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ క్లీన్ చేయించాలి.శాశ్వతంగా అండర్ గ్రౌండ్ వ్యవస్థ పని చేసేంతవరకు,మంచినీళ్లు వ్యవస్థ మెరుగుపరిచే వరకు, కుళ్లిపోయిన కూరగాయలతో బయోగ్యాస్ ఉత్పత్తి కేంద్రం ప్లాంట్ పునరుద్దించే వరకు, చెత్త కాంట్రాక్టర్లు డబ్బులు, అందమైన మార్కెట్ ని చేసేంతవరకు నా ధర్నా కొనసాగుతుందని తేల్చి చెప్పారు.ఈ సమస్య మొత్తం పరిష్కారం అయ్యేంతవరకు ఇక్కడే ఉంటాను.సమస్య పరిష్కరించే వెళ్తాను. అవసరమైతే మార్కెట్ యార్డ్ ను రెండు రోజులు బందు పెట్టైన మొత్తం శుభ్రం చేయాలని కోరుతనని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు.మరో విషయం ఏమిటంటే మహిళలు మాట్లాడే మాటలు ప్రభుత్వం వింటే సిగ్గుతో తలదించుకోవాలి.ఫ్యూచర్ సిటీ,మూసి ప్రక్షాళన,లక్ష కోట్లు పెట్టి హైదరాబాదును సుందరీకరంగా చేస్తానన్న మిస్టర్ రేవంత్ రెడ్డి,ఈ మార్కెట్ యార్డ్ ను సాఫ్ చేసే కాంట్రాక్టర్లకు,టాయిలెట్స్ కడిగే కాంట్రాక్టర్లకు,చెత్తను తీసే కాంట్రాక్టర్లకు నెలకు ఏడు లక్షల ఇవ్వలేక తొమ్మిది నెలలు అవుతుంది ఇంతకంటే సిగ్గుమాలింది ఏమీ లేదు.కాంట్రాక్టర్ వెళితే 10 శాతం ఇస్తేనే సంతకం పెడతా అని చెబుతున్నారంటే నీ ప్రభుత్వం సిగ్గుతో తలదించుకోవాలని బాహాటంగానే విమర్శించారు.సిఎం రేవంత్ రెడ్డి మీ సంపాదన.ఆ పైకం తో ఢిల్లీకి పంపించే ఆలోచన, అధికారం మీద ఉన్న ధ్యాస, బోయిన్ పల్లి మార్కెట్ పైన లేదు అంటే సిగ్గుతో తలదించుకోవాలంటూ హెచ్చరించారు.

## వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మలను టార్గెట్..

మీకు ఒక కళంకం ఇది. ఇంతమంది ఆర్తనాదాలు, శాపనార్థాలతో, తిట్లతో, దుర్మార్గలతో మంత్రిగా కొనసాగడం కంటే రాజీనామా చేసి మాకు చేతకాదు అని చెప్పుకోవడం మంచిది.ఇదేధోరణి కొనసాగుతే భవిష్యత్తులో బోయిన్ పల్లి మార్కెట్ కి తాళాలు వేసి నిరసనలు వ్యక్తం చేస్తామని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ సర్కార్ ను హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యులు భానుక నర్మదా, భానుక మల్లికార్జున్, భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, పరుశురాం, బి.ఎన్.శ్రీనివాస్, గోపి, విజయ రామారావు, రవి తదితరులు పాల్గొన్నారు.సికింద్రాబాద్ వెజిటబుల్ కమీషన్ ఏజెంట్లు అసోసియేషన్ అధ్యక్షుడు సోమ దేవేందర్ రెడ్డి, కార్యదర్శి చంద్రారెడ్డి, వైస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ ప్రభాకర్,గోళీ సురేందర్, హమాలీ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెటింగ్ డిపార్ట్మెంట్ అధికారుల హామీ, 2,3 రోజుల్లో క్లీన్ అండ్ గ్రీన్

మార్కెటింగ్ డిపార్ట్మెంట్ అడిషనల్ డైరెక్టర్ రవికుమార్ మాట్లాడుతూ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్ లో సమస్యలు వాస్తవమే!కానీ గత కొంతకాలంగా ఫైనాన్స్ డిపార్ట్మెంట్ లో వివిధ పనులకు చెందిన గుత్తేదారుల చెక్కులు కొన్ని నెలలుగా ఆగిపోవడం నిజమే.వీలైనంత త్వరలో బోయిన్ పల్లి మార్కెట్ నిసుందరంగా తీర్చిదిద్దే బాధ్యత మాదే,అలాగే పలువురు ఎదుర్కొంటున్న మౌళిక సదుపాయాల కల్పనలో భవిష్యత్తులో ఎటువంటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని ఎంపీ ఈటల రాజేందర్ సమక్షంలో ఏడీ రవి కుమార్ హామీ ఇచ్చారు.అలాగే స్థానిక సమస్యలు పై జాయింట్ డైరెక్టర్ మల్లేశం,సెక్రటరీ ఈ.వెంకటేశం,గ్రేడ్ వన్ అధికారి మధులిక,మార్కెట్ యార్డ్ ఇంచార్జ్ గ్రేడ్ టూ జె.సత్యనారాయణ,గ్రేడ్ త్రీ మహ్మద్ కాజా,మార్కెట్ పాలకమండలి ఛైర్మన్ రాగిరి ఆనంద్ బాబు సమావేశం నిర్వహించి మార్కెట్ లో భవిష్యత్తులో సమస్యలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఏ.డీ రవి.కుమార్ అందరికి సూచించినట్లు సమాచారం.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588